

హమాస్ నేత హనియాను చంపింది

# మేమే..

## అంగీకరించిన ఇజ్రాయెల్

2వ పేజీలో...

**వాషింగ్టన్:** హమాస్ నేత ఇస్మాయిల్ హనియాను అంతమొందించింది తామేనని ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ ఏడాది జూలై 31 న అప్పటి హమాస్ పొలిటికల్ చీఫ్ హనియా ఇరాన్‌లో హత్యకు గురయ్యాడు. టెహ్రాన్‌లోని ఆయన నివాసంపై జరిగిన వైమానిక దాడిలో ఆయన మరణించిన విషయం తెలిసిందే. తాజాగా ఆయనను చంపింది తామేనని ఇజ్రాయెల్ తొలిసారిగా ప్రకటించింది.



# ముల్కీ రూల్స్, రాష్ట్ర ఏర్పాటు వరకు పుస్తకం

-తెలంగాణ బిల్లు ఆమోదంలో జైపాల్ రెడ్డిది కీలక భూమిక

-యాదవరెడ్డి పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి.డిసెంబర్24:** ముల్కీ రూల్స్ పోరాటం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ప్రత్యేక పరిణామ ఘట్టాలపై కూడా పుస్తకం తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు. జైపాల్ రెడ్డి, యాదవ రెడ్డి తెరవెనక రాజకీయం నడిపారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుపై తెర వెనక జరిగిన కీలక విషయాలు ప్రజలకు తెలియాలని అన్నారు.

4వ పేజీలో...



ధరలపై ప్రభుత్వం

# కుంభకర్ణ నిద్ర

## ఎక్స్ వేదికగా మండిపడ్డ రాహుల్

2వ పేజీలో...

**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్24 :** ధరలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్ర పోతోందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. 'కొన్ని రోజుల క్రితం స్థానిక కూరగాయల మార్కెట్‌కు వెళ్లాను. అక్కడ సామాన్యులను కలిసి మాట్లాడాను.

# దేశంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవించాలి



## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు

**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్24 :** అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించిన అమిషాపై చర్యలు తీసుకోవాలన్నారు.

2వ పేజీలో...



కొత్త సంవత్సరంలో

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

2వ పేజీలో...

ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి

మొబైల్ యాప్‌లో లబ్దిదారుల పేర్లు నమోదు

గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 24:కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి చెప్పారు. జిల్లాకు ఒక ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు.హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.



2వ పేజీలో...

ఎన్నికల ప్రక్రియ నిబంధనల్లో

# మార్పులు

## సుప్రీంలో సవాల్ చేసిన కాంగ్రెస్

న్యూఢిల్లీ,డిసెంబర్24 :ఎన్నికల పక్రియకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయడాన్ని కాంగ్రెస్ తప్పపట్టింది. దీన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రస్తుత చర్యల కారణంగా ఎన్నికల పక్రియ సమగ్రతకు భంగం కలుగుతుందని పిటిషన్‌లో పేర్కొంది. ఎన్నికల సంఘం ఇటీవల చేసిన సవరణలను సవాల్ చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికలకు సంబంధించిన రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో కేంద్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను, వెబ్ కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా ఎన్నికల సంఘం నిషేధం విధించింది.



4వ పేజీలో...

# మహిళలకు వర్క్‌ఫ్రమ్ హోమ్

-గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచే లక్ష్యం

-వర్క్ ఫ్రం హోమ్, కో- వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు అవకాశం

-గృహిణులుగా మిగిలి పోకుండా మహిళలకు ఉపాధి అవకాశాలు

-సమీక్షలో చంద్రబాబు కీలక నిర్ణయం

**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్24:** గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచడం, వ్యాపార, ఉపాధి అవకాశాలు పెంచడం కోసం కొన్ని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఇందులో భాగంగా ఒకే చోట కలిసి పని చేసే విధానాన్ని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనుంది.



కమల్ అద్వాన్ ఆస్పత్రిపై

# భీకర దాడులు

## భీతిల్లుతున్న పేషెంట్లు గాజా గజ గజ

**గాజా :** ఉత్తర గాజాలో పనిచేస్తున్న రెండు ఆస్పత్రుల్లో ఒకటైన కమల్ అద్వాన్ ఆస్పత్రి లక్ష్యంగా ఇజ్రాయిల్ భయంకరంగా దాడులు కొనసాగిస్తునే వుందని, అక్కడి పరిస్థితులు భయానకంగా వున్నాయని ఆ ఆస్పత్రి డైరెక్టర్ హుస్సేన్ అబూ సయీఫ్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే చాలా జాప్యం జరిగిందని, ఇంక ఆలస్యం చేయకుండా వెంటనే అంతర్జాతీయ సమాజం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు.

వెనుకొపడానికి క్రేలు దొరక్క శిబిరాల్లో ఛిద్రమైన ప్రజలు

వున్నాయని చెప్పారు. కాగా ఆస్పత్రిని లక్ష్యంగా చేసుకోలేదంటూ ఇజ్రాయిల్ మిలటరీ ప్రతినిధి తిరస్కరించారు. ఆస్పత్రిపై దాడి జరిగినట్లే తెలియదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో 91మంది రోగులు చికిత్స పొందుతున్నారని, సోమవారం ఇజ్రాయిల్ డ్రోన్‌లతో ఆస్పత్రిపై దాడి జరిగిందని సయీఫ్ చెప్పారు. ఆదివారం రాత్రంతా ఈ దాడులు కొనసాగాయన్నారు. ఐసియును, ప్రసూతి వార్డు, ఆపేషన్ థియటర్‌లను బుల్లెట్లు తాకాయని, దీంతో రోగుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని ఆయన చెప్పారు. జనరేటర్ కూడా దెబ్బతిందన్నారు. లోపల వున్న రోగులందరినీ చంపేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ దాడులు కొనసాగుతున్నాయని

ఇబ్బందులు పడుతున్నారు. చిరుగుల బొంతలా వున్న తాత్కాలిక శిబిరాల్లో పిల్లలకు ఒంటినిండా కప్పడానికి తగినన్ని దుప్పట్లు లేక తల్లుల బాధ వర్ణనాతీతంగా వుందని సహాయ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురుస్తాయని, గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేసినపుడల్లా భయపడుతున్నామన్నారు. ఐక్యరాజ్య సమితి ఇప్పటికే ఈ పరిస్థితులపై హెచ్చరికలు జారీ చేసింది. దాదాపు 9,45,000 మందికి శీతాకాలపు సరఫరాలు అవసరమని పేర్కొంది. కానీ ఇవేవీ గాజాలో అందుబాటులో లేవని చెప్పింది.

# హమాస్ నేత హనియాను చంపింది మేమే..

**మొదటిపేజీ తరువాయి...**

ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రి కాట్జ్ వెల్లడించారు. ఇటీవలి కాలంలో హౌతీ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై ఎక్కువగా క్షిపణులు ప్రయోగిస్తున్నారని, వారికి ఓ స్పష్టమైన సందేశం ఇవ్వాలనుకుంటున్నానంటూ హమాస్, హెజ్బొల్లాలను ఓడించామన్నారు. ఇరాన్ రక్షణ, ఉత్పత్తి వ్యవస్థలను నాశనం చేశామని, సిరియాలో బషర్ అల్ అసద్ పాలననను పడగొట్టామని తెలిపారు. హనియా, సిన్వర్, నస్రల్లాలను హతమార్చామని వెల్లడించారు. యెమెన్‌లోని హౌతీలకు కూడా గట్టి దెబ్బ తప్పదంటూ హెచ్చరించారు. జూలై 31న ఇరాన్ కొత్త అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రమాణ స్వీకారానికి హాజరైన హనియా.. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత దాడి జరిగింది. లెబనాన్ రాజధాని బీరుట్‌లో ఇరాన్ మద్దతు గల హెజ్బొల్లా టాప్ కమాండర్‌ను హతమార్చినట్టు ఇజ్రాయెల్ మంగళవారం సాయంత్రం ప్రకటించగా.. దానికి కొద్ది గంటల తర్వాతనే ఈ పరిణామం చోటుచేసుకుంది. దీంతో ప్లాన్ ప్రకారమే హనియేను ఇజ్రాయెల్ హత్యచేసిందని ఇరాన్ అప్పట్లోనే ఆరోపించింది.

హనియా ఎవరంటే..: హనియా 1963లో గాజా సిటీకి సమీపంలోని ఒక శరణార్థి శిబిరంలో జన్మించాడు. 1980లో హమాస్ గ్రూపులో చేరగా.. 1990లో తొలిసారిగా హనియా పేరు వెలుగులోకి వచ్చింది. హమాస్ వ్యవస్థాపకుడు అహ్మద్ యాసిన్‌కు అత్యంత సన్నిహితుడిగా మెలిగిన హనియా.. 2004లో ఇజ్రాయెల్ దాడుల్లో యాసిన్ మరణించిన తర్వాత గ్రూపులో కీలక వ్యక్తిగా ఎదిగాడు. 2006లో పాలస్తీనా స్టేట్ ప్రధానిగా ఎంపికై గాజా స్ట్రిప్‌ను పాలించాడు. 2017లో హమాస్ చీఫ్‌గా ఎన్నికైన హనియాను.. అమెరికా ప్రపంచ ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. 2019లో ఆయన గాజా స్ట్రిప్‌ను వీడిన ఆయన ఖతార్‌లో నివాసం ఏర్పర్చుకున్నారు.

# కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**మొదటిపేజీ తరువాయి...**



తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ది దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్దిదారుల ఎంపిక పక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్నారు. లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామని.. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై త్వరలో విధివిధానాలు ప్రకటించనున్నట్లు పొంగులేటి తెలిపారు.

# దేశంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవించాలి



**మొదటిపేజీ తరువాయి...**

ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాలరాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హోం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

# పునః ప్రతిష్టాపన మహెూత్సవాన్ని విజయవంతం చేయండి..!



**కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 24:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ముత్యాల పోచమ్మ పునః ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు కోరారు. కమాన్ పూర్ ముత్యాల పోచమ్మ నూతన ఆలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల రెండు రోజుల పాటు బుధవారం, గురువారాల్లో పునః ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం పుణ్య వచన కార్యక్రమం, గురువారం ముత్యాల పోచమ్మ విగ్రహపునః ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. సంప్రదాయ పద్ధతిలో పాత ముత్యాల పోచమ్మ ఆలయం నుండి నూతన ఆలయంలోకి విగ్రహాలు నెలకొల్పే పునః ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ ముత్యాల పోచమ్మ పున ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి గ్రామంలోని భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో గ్రామ పెద్దలు గడప కృష్ణమూర్తి, భూంపెల్లి రాజయ్య, అనవేన లక్ష్మీరాజం, కుక్క చంద్రమౌళి, మాల్యాల తిరుపతి, దాసరి గట్టయ్య, మచ్చగిరి రాము, జంగపెల్లి అజయ్, నగునూరి నర్సయ్య గౌడ్, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, వడ్లకొండ తిరుపతి గౌడ్, బోనాల సత్యం, భూంపెల్లి మండయ్య, జంగపెల్లి శ్రీనివాస్, చాట్ల గట్టయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



**హైదరాబాద్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24:** సినీనటుడు అల్లు అర్జున్ విషయంలో చూపుతున్న చొరవను, అన్ని వర్గాల మీద చూపాలనే బీఆర్ఎస్ కోరుతున్నదని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఒక వ్యక్తిని టార్గెటెడ్ గా చేసి కేసులు పెడుతున్నట్లుగా కనబడుతున్నది. ఆ అమ్మాయి చనిపోవడం దురదృష్టకరం. మరి అలాగే నీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, 50 మందికి పైగా గురుకుల పిల్లలు చనిపోతే, ఆ పిల్లల ప్రాణాలకు విలువ లేదా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ అని అయన ప్రశ్నించారు. ఆ పిల్లల తల్లిదండ్రులకు ఎందుకు ఒక్క రూపాయి ఎక్స్ గ్రేషియా ఇవ్వలేదు? ఎస్సీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ఎస్టీ వెల్ఫేర్ మంత్రిగా మీరే ఉన్నారు కదా. అదే విధంగా నీ తమ్ముడి అరాచకాల వల్ల చనిపోతున్నానని సూసైడ్ నష్టం జరిగే అవకాశం ఉన్నది. నిన్న అల్లు అర్జున్ ఇంటిపై దాడిచేసిన కాంగ్రెస్ గుండాలు అందరూ ఆయనతో ఫోటోలు దిగినోళ్లే ఇవాళ వాళ్లనే తీసుకొనిపోయి అల్లు అర్జున్ ఇంటిమీద దాడి చేశారు. సిద్ధిపేటలో కూడా గూండాలతోని నా క్యాంపు ఆఫీసు మీద దాడి చేయించింది ఇదే కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుల మీద దాడి చేస్తున్నది. భౌతిక దాడుల ద్వారా ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయాలని, ప్రశ్నించకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నరు. గతంలో ఇలాంటి సంస్కృతి తెలంగాణలో ఎప్పుడూ లేదు. రాయలసీమ తరహా ఫ్యాక్షనిస్టు సంస్కృతిని, దాడులు చేసే సంస్కృతిని ఇవాళ రేవంత్ రెడ్డి తెలంగాణలో తెచ్చి, లా అండ్ ఆర్డర్ ను కుప్ప కూలుస్తున్నడు. ఈ సంస్కృతిని తెలంగాణ సమాజం, తెలంగాణ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో హర్షించరు. దీనికి రేవంత్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు, .

# అసెంబ్లీలో సమస్యలే లేనట్లు..పుష్పపై చర్చా?



## రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్

**హైదరాబాద్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉడత బెదిరింపులకు సినిమా ఇండ్రస్టీనే కాదు.. ఏ ఇండ్రస్టీ కూడా భయపడదని బీజేపీ ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. నటుడు అల్లు అర్జున్ విషయంలో అత్యుత్సాహం తప్పితే ఏం లేదని చెప్పారు. అల్లు అర్జున్‌కు సంధ్య థియేటర్ దగ్గరకు అనుమతి లేనప్పుడు ప్రివెంటివ్ అరెస్ట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉందని... బాధితులకు ఏం అనుకుంటే అది చేయొచ్చని అన్నారు. కానీ అసలు సమస్యను పక్కన పెట్టి రాజకీయం మొదలు పెట్టారని మండిపడ్డారు. అసెంబ్లీలో చర్చించే అంశాలపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేకపోతే .. అసెంబ్లీలో చర్చించే అంశాల గురించి తాము చెబుతామని అన్నారు.రాజకీయ నాయకులు ఆందోళనకు పిలుపునిచ్చినప్పుడు ముందస్తు హౌస్ అరెస్టులు చేస్తారని.. మరి అల్లు అర్జున్ అంశంలో పోలీసులు ఎందుకు హౌస్ అరెస్ట్ చేయకుండా వదిలేశారని రఘు నందన్ రావు నిలదీశారు. అల్లు అర్జున్ సమస్య ప్రస్తుతం కోర్టులో ఉందని.. దీనిపై ఎవరు ఎలాంటి కామెంట్ చేయలేరని అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ సీపీ , పోలీస్ శాఖ అల్లు అర్జున్ హౌస్ అరెస్ట్ విషయంలో సమాధానం చెప్పాలని అన్నారు. సచివాలయానికి 100 అడుగుల దూరంలో ఉన్న అంబేడ్కర్ జయంతి , వర్ధంతిలకు దండ వేసే తీరిక రేవంత్ రెడ్డికి లేదని మండిపడ్డారు. దేశంలో అతి పెద్ద విగ్రహం ఉ ందని. ఈ విగ్రహం ఎవరైనా పెట్టొచ్చు కానీ దాని విషయంలో రేవంత్‌రెడ్డి తీరు సరిగా లేదని చెప్పారు. అంబేద్కర్ విషయంలో రేవంత్ అనుసరిస్తున్న తీరును కాంగ్రెస్ నేతలు ఎందుకు నిలదీయరని అన్నారు. వివేక్ , వీహెచ్ లాంటి నేతలు ఎందుకు ఈ విషయంపై మౌనంగా ఉంటున్నారని ఎంపీ రఘు నందన్ రావు ప్రశ్నించారు.

# శ్యామ్ బెనగల్ మృతికి కేసీఆర్ సంతాపం

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 24:** భారతీయ సినిమా దర్శక దిగ్గజం, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినీమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు. ఇటు తెలంగాణ జీవన నేపథ్యాన్ని, అటు దేశీయ సామాజిక సంస్కృతిక వైవిధ్యాన్ని ఇరుసుగా చేసుకుని, ఆలోచింప చేసేవిధంగా దృశ్యమానం చేస్తూ, డాక్యుమెంటరీలు సినిమాల రూపంలో వారందించిన సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్టాత్మక అవార్డులు సాధించి, భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. దర్శక దిగ్గజం శ్యామ్ బెనెగల్ సోమవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం ముంబైలోని వోడ్‌హార్డ్ దవాఖానలో తుది శ్వాస విడిచినట్టు ఆయన కుమార్తె పియా బెనెగల్ ధ్రువీకరించారు. ఆయనకు భార్య నీనా బెనెగల్, కుమార్తె ఉన్నారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్‌నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనెగల్ దర్శకత్వం వహించారు. 1978లో వాణిశ్రీ, అనంతనాగ్‌లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది. ఆయన దర్శకత్వం వహించిన విజయవం తమైన చిత్రాలలో మంథన్, జుబేదా, సర్దారీ బేగం కూడా ఉన్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా ఆధారంగా దూరదర్శన్ కోసం ఆయన రూపొందించిన భారత్ ఏక్ ఖోజ్ డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

# ధరలపై ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర

**మొదటిపేజీ తరువాయి...**

పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న విషయాలకు వారు రాజీ పడాల్సి వస్తుంది. గతంలో రూ.40 ఉండే కిలో వెల్లుల్లి ధర ప్రస్తుతం రూ.400 పలుకుతోంది. ఇలా ధరలు పెరిగిపోతుంటే.. ప్రజలు ఇంక పొదుపు ఏం చేయగలుగుతారు. ద్రవ్యోల్బణం పెరగడంతో సామాన్యుడి వంట గది బ్జడెట్ వారి చేయి దాటిపోతోంది. కేందప్రభుత్వం ధరలను నియంత్రించకుండా.. కుంభకర్ణుడిలా నిద్రపోతోంది’ అని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇటీవల గిరినగర్‌లోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ సామాన్యులతో ధరల పెరుగుదలపై చర్చించారు. అంతేకాకుండా దానివల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లను మార్చుకోవాల్సి వస్తుందని ఈసదర్భంగా కొందరు మహిళలు రాహుల్‌కు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

# ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు

**మొదటిపేజీ తరువాయి...**

ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను కేంద్ర న్యాయశాఖ సవరించింది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం.. ఏకపక్షంగా ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ తెలిపారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లను ఏకపక్షంగా తొలగించడం లేదా చేర్చడం వంటి చర్యలకు పాల్పడలేదని కేంద్ర ఎన్నికల సంఘం కాంగ్రెస్‌కు తెలిపింది. ఓటర్ల జాబితా తయారీలో పాదర్శకత, నిబంధనలు పాటించినట్లు పేర్కొంది. మహారాష్ట్రలో ఓటర్ల తొలగింపులో అవతవకలు జరగలేదన్న ఈసీ.. కాంగ్రెస్ ప్రతినిధుల భాగస్వామ్యంతో పాటు తగిన పక్రియను అనుసరించామని వెల్లడించింది. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిన తర్వాత.. ఎన్నికల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని ఆరోపించింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి కూడా ఫిర్యాదు చేసింది. అయితే కాంగ్రెస్ బృందాన్ని పంపిస్తే.. అనుమానాలు నివృత్తి చేస్తామని ఈసీ తెలిపింది.

పక్షాన్ని ఇరుకున పెట్టామన్న ఆనందం కోసం చేస్తున్నదే తప్ప మరోటి కాదు. పెరుగుతున్న నిరుద్యోగం, ధరలు, జిఎస్టీ వాతలు, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం వంటి విషయాల్లో అధికార పక్షాన్ని నిలదీయలేకపోయారు. పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చించడం లేదు. చర్చించాలన్న ఆసక్తి అధికార, విపక్షాలకు లేకుండా పోయింది. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే..అల్లు అర్జున్‌పై కేసు గురించి మాట్లాడుతున్న బిజెపి నేతలు ప్రజల సమస్యలపై మాట్లాడడం లేదు. కాంగ్రెస్ పాలనపై విమర్శలుచేస్తున్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ డొల్ల గురించి మాట్లాడడం లేదు. రాష్ట్రానికి ఏదైనా మంచి చేయాలన్న ఆలోచనతో లేరు. మోడీ అధికారంచేపట్టాక గత దశాబ్దకాలంగా ధరలు, పన్నులు, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు భారతీయులను అతలాకుతలం చేస్తున్నాయి. మోడీ అధికారం చేపట్టాక ధరలు,జిఎస్టీ, నిరుద్యోగం వంటివన్నీ దాడి చేస్తున్నాయి. అన్నదాతలు ఆగం అవుతున్నా పట్టింపు లేదు. అధికార పక్షం ఎంతగా నిర్లిప్తంగా ఉందో విపక్ష పార్టీలు కూడా అంతే నిర్లిప్తతో ఉన్నాయి. కేవలం అధికారం కోసం పోరాటం తప్ప, ప్రజల కోసం పోరాటం చేసే పార్టీలు కరువయ్యాయి. విపక్షనేత రాహుల్ గాంధీకి దేశ సమస్యలపై పెద్దగా అవగాహన లేదు. దీంతో ఆయన కేవలం పత్రికా ప్రకటనలు, పోజులకే పరిమితం అవుతున్నారు. అందుకే పార్లమెంటులో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. వీరికి తగిన మార్గనిర్దేశనం చేసేవారు కూడా లేకుండా పోయారు. అందుకే తదుపరి అధికారం లక్ష్యంగా కాంగ్రెస్ తన పోరాట లక్ష్యాలను అమలు చేస్తోంది. కేవలం మోడీని లక్ష్యంగా చేసుకుని మాత్రమే కార్యాచరణ ఉంటోంది. ఇందుకు ప్రతిపక్ష పార్టీల నేతలంతా తానా అంటే తందానా అన్న చందంగా రాజకీయాలు సాగిస్తున్నారు. భారత ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా దీనిని భావించాలి. ప్రతిపక్ష బాధ్యత సక్రమంగా, బలంగా ఉంటే అధికారపక్షాన్ని నిలదీయ వచ్చు. కానీ అలా జరగడం లేదు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలనే తీసుకుంటే విపక్షాల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. పార్లమెంటు ఉభయ సభల్లోనూ, ఆవరణలోనూ చోటు చేసుకున్న సంఘటనలు సభ్యసమాజాన్ని విస్తుపోయేలా చేశాయంటే అతిశయోక్తి కాదు. అధికార, విపక్ష సభ్యుల ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలగడమే కాదు, ఈ ఆందోళనలు శ్రుతిమించి పార్లమెంటు ప్రాంగణంలో సభ్యులు ఒకరినొకరు తోసుకోవడం, కొందరు గాయాలపాలు కావడం.. దరిమిలా పోలీసు స్టేషన్లకు వెళ్లి పరస్పరం కేసులు పెట్టుకోవడం చూసాం. వీరంతా మన ప్రతినిధులు అని చెప్పుకోవడానికి మనమంతా సిగ్గుపడాలి. ప్రజలకు మేలైన పాలన అందించేలా పార్లమెంటులో సమస్యలపై చర్చించాల్సిన ఎంపిలంతా ఆందోళనతో సమావేశాల విలువైన సమయాన్ని హరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర బిందువుగా చేసుకుని ఎవరికి వారు పైచేయి సాధించాలని పోటీపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో మాట్లాడుతూ అంబేద్కర్ పేరును పదే పదే జపించే బదులు, దేవుడిని తలచుకున్నా ఏడేడు జన్మల స్వర్గప్రాప్తి లభించేదంటూ వ్యాఖ్యానించారు. ఇది అంబేద్కర్‌ను అవమానించడమేనని కాంగ్రెస్ సభ్యులు ఆ మరునాడు సభలో ధ్వజమెత్తారు. ఇందుకు అమిత్ షా క్షమాపణ చెప్పడంతోపాటు, రాజీనామా చేయాలని పట్టుబట్టడంతో గలభా మొదలైంది. అంతటితో ఆగని విపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాయి. ప్రతిపక్ష సభ్యుల దాడిని అడ్డుకునేందుకు అధికారపక్ష సభ్యులు.. హోం మంత్రి ప్రసంగంలోని కొన్ని పదాలను మాత్రమే తీసుకుని కాంగ్రెస్ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందంటూ ఎదురుదాడి మొదలుపెట్టడంతో పరిస్థితి వేడెక్కింది. ఇక ఇంతటితో ఇది ఆగడం లేదు. అంబేద్కర్‌కు అవమానమంటూ దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. వారంపాటు ఉద్యమిస్తామని పేర్కొంది. నిజానికి నిర్మలా సీతారామన్ మరోమారు కొన్ని వస్తువులపై జిఎస్టీ వడ్డించారు. ఇన్సూరెన్స్ పథకాలపై జిఎస్టీ నిర్ణయాన్ని వాయిదా వేశారు. వీటిపై విపక్షాలకు కొంచెం కూడా చురుకు అంటడం లేదు. ఈ జిఎస్టీ వడ్డింపుల కారణంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. జిఎస్టీ బాదుడు ఇక ఆగదన్న రీతిలో నిర్మలా సీతారామన్ నిర్ణయాలు ఉంటున్నాయి. ఈ క్రమంలో మోడీ పతనం దీంతోనే ప్రారంభం అయ్యిందని చెప్పవచ్చు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కొద్దిగా తమ రుచి చూపారు. జిఎస్టీపై చర్చించి ప్రజలపై భారం పడకుండా చూసుకోవాల్సిన మోడీ అలా ఆలోచించడం లేదు. దీనిని బ్రహ్మపదార్థంగా ప్రచారం చేసుకుంటున్నారు. 18శాతం వరకు జిఎస్టీ కారణంగా ప్రజలపై ప్రత్యక్ష భారం పడుతోంది. అంతిమంగా ప్రతి పన్నుకు ప్రజలే బాధితులు. ఇది వ్యాపారులపై భారం పడదన్న ఇంగితం లేని పాలకులు మనకు దాపురించారు. దీనిపై విపక్షాలు పోరాడడం లేదు. ఇన్సూరెన్స్‌లపై జిఎస్టీ బాదుడుపై ప్రస్తావించినా పట్టించుకోవడం లేదు. నిజానికి జిఎస్టీని సమీక్షించకుంటే హనుమంతుడి తోక లంకను తగులబెట్టిన చందాన, బిజెపి సామ్రాజ్యాన్ని జిఎస్టీ తగులబెట్టడం ఖాయం.

వారి జీవిత ప్రస్థానంలో ఎక్కడా జాతక శాస్త్రం గురించి ప్రస్తావన చేయ లేదు. అనాదిగా జాతకములు వున్నా, వీటికి ప్రాధాన్యత ఇచ్చిన వారు వున్నారు, ఇవ్వని వారు వున్నారు. అశ్విని నక్షత్రం మొదలు రేవతి నక్షత్రం వరకు మొత్తం 27 నక్షత్రములు అని అందరకూ తెలిసిన విషయమే. ప్రతి నక్షత్రమునకు నాలుగు పాదములు (4 సమయ భాగములు) వుంటాయి. ఆ నక్షత్రము, నక్షత్ర పాదము బట్టి ఏ రాశి అనేది కూడా తెలుస్తుంది. జాతకములు అనేవి జనన కాలము, ఆ జనన కాల సమయము ఏ నక్షత్రము, సమయం ఆధారంగా ఆ నక్షత్రము యొక్క పాదము వివరాల ఆధారంగా రూపొందించ బడతాయి. చెడు చేసే నక్షత్రం అని, మంచి నక్షత్రం అని ఏమి వుండదు. 27 నక్షత్రాలు మంచివే. పూర్వం నుంచి నక్షత్రముల విషయంలో వున్న నమ్మకం, అపోహ మాత్రమే. శిశువు జన్మించిన సమయం ప్రకారం అవసరాన్ని బట్టి దోష నివారణకు గ్రహ జపములు, జాతక కర్మలు, రుద్రాభిషేకములు చేయిస్తారు. అలా జరిపించి సంతృప్తిని పొందుతారు. తృప్తి అనే అంశం మనశ్శాంతిని, కుటుంబ ఆనందమును కలుగ చేస్తుంది. ప్రతి వారికి జనన వివరములు వుండుట అవసరమే. వివాహ విషయానికి వస్తే ఈ జాతకాల కోసం చక్రాలు, యంత్రాలు వేయించటం ఆచారంగా వస్తున్నది. అమ్మాయి, అబ్బాయిల కాబోయే వివాహానికి, ఇరు కుటుంబాల వారు అమ్మాయి, అబ్బాయి వివరాలతో పాటు ఈ జాతకములను కూడా పంపించుట జరుగుతున్నది. వివాహముల విషయంలో లోతుగా జాతకములు చూడవలసిన అవసరం అంతగా లేదు. వివాహములకు ప్రధాన మయినది గోత్రములు. ఆ గోత్రములు కలవకుండా చూడటం, ఆ తరువాత జాతకముల మీద ఆసక్తి, విశ్వాసం వున్న వారు నక్షత్రముల పొంతన వరకు పరిశీలించ మని చెపితే సరిపోతుంది. అంతే కాని అన్ని కోణాలలో చూడమనటం, తెలిసీ - తెలియని, ఏమి జరుగుతుందో తెలియని వాటి గురించి, భవిష్యత్తుకు సంబంధించిన విషయాల ప్రస్తావనకు జాతకముల అంశానికి



అంతగా ప్రాముఖ్యత ఇవ్వటం సరి కాదని నా అభిప్రాయం. ఇటీవలి కాలంలో ఈ జాతకముల మీద చర్చలు హిందూ మతం లోనే కాకుండా ఇతర మతములలో కూడా జరుగుతున్నాయి. పురాణములలో, చరిత్రలో ఎన్నో స్వయంవరాలు జరిగిన విషయం అందరికీ తెలిసినదే. ఆ స్వయంవరాలు జరిగినప్పుడు ముఖద్వారం వద్దనే మహారాజు తరుపున కూర్చున్న వారు గోత్రాలు ఒకటి అయిన యెడల తిరిగి వెళ్ళమని చెప్పటం జరిగేది. ఉదా. : సీతా దేవిది గౌతమస గోత్రంబీ శ్రీరామునిది వశిష్ట గోత్రం. రావణాసురునిది కాశ్యపస గోత్రం. అలాగే మరో ఉదా. : జాతకములు చూసుకోకుండా ఇష్ట పడి పెళ్ళి చేసుకున్న శ్రీకృష్ణుడు గోత్రం శ్రీవత్సస, రుక్మిణీ దేవి గోత్రం భృగు. అమ్మాయికి అబ్బాయి వివరాలు, అబ్బాయికి అమ్మాయి వివరాలు అనుకూలంగా వుంటే వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి, అంతే కానీ జాతకములను అడ్డు పెట్టుకుని మంచి సంబంధాలను జార విడువరాదు అనేది నా ఉద్దేశ్యం.

# నకిలీ యాప్స్ పై అవగాహన పెంచుకోవాలి

**-వినియోగ దారుల ఫోరం ద్వారా ఉచిత సేవలు**

**-జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**




**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 24 :** నకిలీ వస్తువులపై, యాప్స్ పై ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల అధికారి డి రాజేశ్వర్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు జాతీయ వినియోగ దారుల దినోత్సవంను డిజిటల్ వినియోగం మరియు వర్చువల్ విచారణ ద్వారా వినియోగదారుల న్యాయం అనే థీమ్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి వస్తువు ఆన్ లైన్ ద్వారా నే కొనుగోలు చేస్తున్నామని ఏది నకిలీ వస్తువో గుర్తించటం చాలా కష్టం కాబట్టి ప్రభుత్వ అనుమతులు ఉన్న యాప్స్ ను, వెబ్ సైట్ల ద్వారా మాత్రమే మొబైల్ లో ఉపయోగించాలని తెలిపారు. ఏమైనా నకిలీ వస్తువులు గుర్తిస్తే నల్గొండ లో గల వినియోగదారుల ఫోరం నందు పిర్యాదు చేయాలని అక్కడ వినియోగదారులకి ఉచితంగా సేవలు అందించి వినియోగదారులకు సత్వర న్యాయం అందుతుందని అన్నారు. ఆన్ లైన్ లో సైబర్ మోసాల ద్వారా డబ్బులు కోల్పోతే గంట లోపల దగ్గరగల పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షులు డి ప్రేమ్ సాగర్, అసిస్టెంట్ డి ఎస్ ఓ శ్రీనివాసరెడ్డి,రేషన్ డీలర్లు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 24 :** త్వరలో జరగనున్న దురాజుపల్లి పెద్దగట్టు జాతర యొక్క పరిసరాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం పరిశీలించారు. జాతర యొక్క పరిసరాలను, దేవాలయ ప్రదేశాన్ని, రోడ్డు మార్గాలను, భక్తులు వేచి ఉండే స్థలాలు వాహనాల పార్కింగ్ ప్రవేశాల స్థితిగతులను ఎస్పీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగినదని ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లి జాతరను ప్రశాంతంగా నిర్వహిస్తామని, పెద్దగట్టు జాతర యొక్క పోలీసు బందోబస్తు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించాలని స్థానిక పోలీస్ అధికారులకు, స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు తెలిపినారు, జాతీయ రహదారి వెంట వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంగా పని చేయాలని తెలిపారు. జాతర ప్రాంగణంలో కావాల్సిన రక్షణ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళిక రూపొందించుకోవాలని ఇతర శాఖలతో సమన్వయంతో ముందుకెళ్లాలని సిబ్బందికి సూచించారు. బందోబస్తు ప్రణాళిక పై స్పెషల్ బ్రాంచ్ దృష్టి పెట్టి పని చేయాలని అన్నారు. అనంతరం దైవ దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ఎస్పీ వెంట డిఎస్పీ రవి, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, స్థానిక ఎస్సై మహేశ్వర్, సిబ్బంది ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 24 :** ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై గ్రామాలలో ప్రజలకు మరోసారి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పునరుద్ఘాటించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో భాగంగా మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని చందం పెట్ మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ చందంపేట మండలం గాగిల్లాపూర్ లో సర్వే నిర్వహిస్తున్న ఇండ్లకు వెళ్లి సర్వేపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా చందం పెట్ మండలంలో నెట్ వర్క్ సమస్య వల్ల సర్వే ఆలస్యం అవుతున్నదని సర్వే బృందాలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఒక్క ఇంటిని సర్వే చేసేందుకు ఎంత టైం పడుతుందని జిల్లా కలెక్టర్ అడిగగా నెట్ వర్క్ బాగుంటే 8 నిమిశాలు పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలతో మాట్లాడుతూ సర్వేపై అవగాహన ఉందా? దేనికోసం సర్వే చేస్తున్నారో తర్వాత తెలుసా? అని అడిగారు. గ్రామంలో 621 అప్లికేషన్ల కు గాను ఇప్పటివరకు 138 దరఖాస్తులు సర్వే చేసినట్లు పంచాయతీ కార్యదర్శి శేఖర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు .చాలామంది గ్రామాలలో లేకపోవడం ,నెట్ వర్క్ సమస్యల వల్ల సర్వే ఆలస్యం అవుతుంది అని తెలుపగా, మరోసారి ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై అవగాహన కల్పించాలని,గ్రామాలలో ముందే టామ్ టామ్ చేయాలని చెప్పారు. ఒకవేళ ఎవ్వరైనా ప్రజాపాలన లో దరఖాస్తు ఇచ్చి ఉన్నప్పటికీ అప్లోడ్ కాకుంటే మరోసారి ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న ప్రజా పాలన మీ -సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించాలని, అలా దరఖాస్తు చేసుకున్న కొత్త వారందరికీ ఒక నిర్ధారిత తేదీని ఇచ్చి వారి దరఖాస్తులను సైతం పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం మాత్రమే దరఖాస్తులు తీసుకోలేదని, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, రేషన్ కార్డులు, అలాగే ఉచిత విద్యుత్ వంటి వాటికీ కూడా దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె బుయ్యా పుల్లమ్మ అనే దరఖాస్తుదారు ఇంటికి వెళ్లి ఇంటిని పరిశీలించడమే కాకుండా, ఆమెతో ముఖాముఖి మాట్లాడారు.సర్వే ఎందుకు చేస్తున్నారో తెలుసా ? అని బుయ్య పుల్లమని అడగగా ఇండ్ల కోసం అని బదులు ఇచ్చారు. నీకు ఇల్లు ఇస్తే ఎక్కడ కట్టుకుంటావని ప్రశ్నించగా? స్థలం ఉందని కొత్త స్థలంలో ఇల్లు నిర్మించుకుంటానని పుల్లమ్మ బదులిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ హాంఖ్య తండా లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు. ఇప్పటివరకు గ్రామంలో (83) దరఖాస్తులు సర్వే చేశామని ,మంగళవారం ఉదయం నుండి 8 ఇండ్లు చేసామని, సర్వర్ సమస్య వల్ల ఉదయం నుండి కేవలం ఎనిమిది మాత్రమే చేసినట్లు పంచాయతీ కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు వివరించారు. కేతావత్ పార్వతి నారాయణ దరఖాస్తు దారు ఇంటికి వెళ్లి అక్కడ ఆమెకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ సమక్షంలో అప్లికేషన్ లో అప్లోడ్ చేయించారు. తాండ మొత్తం 291 దరఖాస్తులకు గాను ఇప్పటివరకు 95 పూర్తి చేసినట్లు పంచాయతీ కార్యదర్శి వివరించారు. కొత్త స్థలాలకు సంబంధించి ఎలాంటి ధృవపత్రాలు లేని వారి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ ఇదే మండలం మూర్పు నూతల గ్రామంలో సర్వేను తనిఖీ చేయగా ఈ గ్రామంలో 384 దరఖాస్తుల గాను, ఇప్పటివరకు 143 దరఖాస్తులను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. చాలామంది హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు వెళ్లినందున ఆలస్యం అవుతున్నదని, వారందరికీ సమాచారం ఇచ్చామని ఎంపీడీవో లక్ష్మి జిల్లా కలెక్టర్ కు తెలియజేయగా వాట్సాప్ ద్వారా సమాచారం అందించి అందుకు సంబంధించిన స్క్రీన్ షాట్ ను తమ దగ్గర ఉంచుకోవాలని, సర్వే గడువు ముగిసిన తర్వాత తిరిగి అలాంటివారికి సర్వే చేయడం జరగదని స్పష్టం చేయాలని కలెక్టర్ తెలిపారు. చందం పెట్ మండల ప్రత్యేక అధికారి, జిల్లా మైన్స్ సహాయ సంచారకులు జాకబ్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, చందంపేట ఎంపీడీవో లక్ష్మి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబరు 24: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ కాంగ్రెస్ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యనేతలు కొప్పుల రాజు, అనిల్‌కుమార్, వీహెచ్, రోహిన్‌రెడ్డితో పాటు పెద్ద ఎత్తున కార్యక్రతలు పాల్గొన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నేడు కాంగ్రెస్ నేతలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా హైదరాబాద్‌లో రాష్ట్ర నేతలు నిరసన చేపట్టారు. అలాగే భువనగిరిలో ఎంపి చమల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు నిరసన చేపట్టారు. ఖమ్మంలో భట్టి విక్రమార్కచ తుమ్మలలు నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా దేశ ప్రజల గుండెల్లో గాయమైందని.. తమకు దైవ సమానమైన చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిందని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు. దేశ ప్రజలకు వచ్చిన అన్ని హక్కులు అంబేద్కర్ వల్లే వచ్చాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్నారు. అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కొప్పుల రాజు డిమాండ్ చేశారు.

అభిప్రాయపడ్డారు. వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయి. మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదని సీఎం అన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని.. వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్‌లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుందని ముఖ్యమంత్రి

అన్నారు. కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.50 సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. ఒక్కో సీటుకు 50-60 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని.. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పనిచేస్తున్నారు, వారి అవసరాలు ఏమిటనే సమాచారం సేకరించాలని అధికారులకు సీఎం సూచించారు. అదే విధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నో వేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని సీఎం నిర్దేశిరచారు.

# నిజాం దక్కన్ షుగర్ ప్రారంభించాలి

**-మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ కలపాలి**
**-వనదుర్గా మాత అభివృద్ధికి**
**100 కోట్లు జీవో అమలు చేయాలి**




మెదక్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 24 : మెదక్ పట్టణానికి విచ్చేస్తున్న సీఎంకు ప్రశ్నలు మెదక్ బిజెపి శాఖ తరపున మెదక్ పట్టణానికి వస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అధికారంలోనికి వచ్చి ఎన్నో హామీలను ఇచ్చి మరిచిన విషయం గుర్తు చేస్తూ బిజెపి మెదక్ జిల్లా పక్షాన 6 ప్రశ్నలు వేస్తా ఉన్నాం వీటికి సమాధానం చెప్పాల్సినటువంటి అవసరం ఉంది గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్టానికి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ సందర్భంగా విచ్చేస్తున్నప్పుడు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ కావచ్చు వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ కావచ్చు ఆ సందర్భంగా టిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీల నాయకులు నల్లబెలున్ల తో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేసినటువంటి మీరు అభివృద్ధి నిరోధకులు అయినటువంటి మీరు మెదక్ అభివృద్ధి గురించి ఎలాంటి నిధులను ఇస్తున్నారు ముందుగా చెప్పాలని మేము డిమాండ్ చేస్తా ఉన్నాం. చర్చి అభివృద్ధికి 29 కోట్ల నిధులను మేము స్వాగతిస్తా ఉన్నాం గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏడుపాయల వనదుర్గా మాత అభివృద్ధికి 100 కోట్లు జీవో ఎంఎస్ నెంబర్ 378 /2023 వ సంవత్సరము ద్వారా ఇచ్చినటువంటి జీవోను కంటిన్యూ చేస్తారా పున పరిశీలిస్తారా కొత్త జీవో తీసుకొస్తారా ఎంత నిధులు ఇస్తారు చెప్పాలి మీరు చెప్పాల్సిన అవసరం ఉంది అదేవిధంగా ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి మెదక్ రామ్ దాస్ చౌరస్తాలో అదేవిధంగా నరసాపూర్ బహిరంగ సభలో ఇచ్చిన హామీలను నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభం గాని మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలుపుతామని చెప్పినటువంటి హామీలు నెరవేర్చిన తర్వాత మీరు మళ్ళీ కొత్త హామీలు ఇవ్వడానికి రావాల్సిందిగా కోరుతున్నాము మెదక్ లో మూతపడిన పీజీ కళాశాల మహిళా కళాశాల ఎప్పుడు తెరుస్తారని అడుగుతున్నాం అవుసుల పల్లి నుంచి రాజు పల్లి వరకు బైపాస్ రోడ్డు ఎప్పుడు ప్రారంభం చేస్తారని మేము అడుగుతా ఉన్నాం. మెదక్ నుంచి సిద్దిపేటకు తరలించిన ఫారెస్ట్ కార్యాలయాలు ఎప్పుడు మెదక్ తీసుకొస్తారు అని చెప్పేసి మేము అడుగుతా ఉన్నాం. రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఒక టేబుల్ నాలుగు కుర్చీలకే పరిమితమా డిగ్రీ కళాశాల ఫ్యాకల్టీ లేని డిగ్రీ కళాశాల రామాయంపేటలో ఉంది ఫ్యాకల్టీని ఎప్పుడు నియమిస్తారు అదేవిధంగా హాస్పటల్ లో డాక్టర్లను ఎప్పుడు నియమిస్తారు రామాయంపేట సబ్ కోర్టను ఎప్పుడు ప్రారంభిస్తారు తెలియజేసినటువంటి అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపుతున్నటువంటి ప్రతిపాదనలలో మెదక్ జిల్లాను ఎందుకు విస్మరించారు అని మేము అడుగుతా ఉన్నాం. మెదక్ నుంచి బీదర్ మెదక్ నుంచి గజ్వేల్ హైవే ప్రతిపాదనలు మీరు పంపండి అదేవిధంగా మెదక్ నుంచి మిర్జాపల్లి రైల్వే స్టేషన్ పంపండి. పంపితే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే విధంగా మా ఎంపీ రఘునందన్ రావు గారి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పేసి తెలియజేస్తూ ఇచ్చిన హామీలను ముందు నిలబెట్టుకొని కొత్త అభివృద్ధి పనులను ప్రారంభించాలని తెలియజేస్తూ ఇచ్చిన హామీలు నెరవేర్చే అంతవరకు బిజెపి మెదక్ జిల్లా ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తా ఉందని చెప్పేసి తెలియజేస్తూ ఉన్నాము. ఈ సమావేశంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మోర్చా ల జిల్లా అధ్యక్షులు బెండవీన మండల అధ్యక్షులు ప్రభాకర్ మొదలగువారు పాల్గొన్నారు

# జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై విచారణ



శ్రీకాకుళం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్24: జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అనేక అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. నాటి ప్రభుత్వ వైఫల్యాలు నేటికీ వెంటాడుతున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నేతృత్వంలో దిశా సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో 20 సూత్రాల పథకం చైర్మన్ లంకా దినకర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. తమకు రాజకీయ, వ్యక్తిగత కక్షలు ఉండవని చెప్పారు. జలజీవన్ మిషన్, హౌసింగ్ పథకాల్లో అధికారిక లెక్కలకు క్షేత్ర స్థాయి పనులకు పొంతన లేదన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగంపై దిశా సమావేశంలో చర్చించామని అన్నారు. రాష్ట్రం, కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వం ఉండటం ఏపీకి ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకుంటామని తెలిపారు. అటల్ బీహారీ వాజపేయి జయంతి కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. వాజ్‌పేయి మంచి సంస్కరణ వాది అని చెప్పారు. చంద్రబాబు, వాజపేయి కాంబినేషన్లో అనేక సంస్కరణలకు నాంది పలికారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# నత్త నడకన హుస్నాబాద్ బస్టాండ్ పనులు

**మంత్రి అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రబాకర్**



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి. డిసెంబర్ 24 : హుస్నాబాద్ బస్ స్టేషన్ పునరాభివృద్ధి మరమత్తులు పనులు నత్తనడక జరుగుతున్నాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం హుస్నాబాద్ బస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించినారు పనులు ఆలస్యం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి తొందరగా పూర్తి చేయాలని బస్ స్టాండ్ లో బ్యూటిఫికేషన్ లోపలికి,బయటకు వచ్చే మార్గాల అభివృద్ధి,బస్ స్టేషన్ బయట కాంప్లెక్స్ లకు రంగుల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.బస్ స్టాండ్ ఆవరణలో రోడ్డు వెడల్పు లో షాపులు కోల్పోతున్న వారితో మాట్లాడి వారికి నష్టం జరగకుండా పనులు చేస్తామని తెలిపారు.డిసెంబర్ 31 లోపు బస్ స్టాండ్ పనులు పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడమ్ లింగమూర్తి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు



కరీంనగర్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: కరీంనగర్ పట్టణంలోని రాంనగర్ వేదం హైస్కూల్లో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.కరస్పాండెంట్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ కేక్ కట్ చేసి చిన్నారులకు అందజేశారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నారులకు పండగలపై అవగాహన కోసం ప్రతి పండగను ముందుగా మా స్కూల్లో నిర్వహిస్తున్నామని, పండగలు, మన సాంప్రదాయాలను చిన్నప్పటి నుండే చిన్నారులకు తెలియజేస్తున్నామని అన్నారు.వేడుకల్లో చిన్నారులు క్రిస్మస్ తాత వేషధారణలో అందంగా ముస్తాబయ్యారు. చిన్నారులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# ముల్కీ రూల్స్ నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు పుస్తకం

**మొదటిపేజీ తరువాయి...**

ముల్కీ, నాన్ ముల్కీ నుంచి 2014 తెలంగాణ ఉద్యమం వరకు చరిత్ర తెలియాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యాన్ని పుస్తక రూపంలో తేవాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ అన్నారు. యుద్ధం వద్దు - శాంతి ముద్దు అంటూ అఖిల భారత శాంతి, సహృద్భావన సంస్థ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ ఎమ్మెల్సీ కొంపెల్లి యాదవరెడ్డి రాసిన 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని హైదరాబాద్ రవింద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. శాంతిని కాంక్షిస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ఈ పుస్తకం రాయడం గొప్ప విషయమని సీఎం కొనియాడారు. నేటికీ వర్గాల మధ్య పోరుతో దేశంలోని కొన్ని ప్రాంతాలు అట్టుడుకిపోతున్నాయని, అలాంటి చోట శాంతి నెలకొనాలని సీఎం కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. 2 వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని.. దీనిపై మాట్లాడటానికి ఎవరికీ ధైర్యం లేదని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక భారత భూభాగాన్ని కోల్పోయామని అన్నారు.మణిపూర్ లో అంతర్యుద్ధం జరుగుతోందని.. రెండు దళిత జాతులు ఉచకోతలు కోసుకుంటున్నాయని అన్నారు. ఖనిజ సంపద దోచుకునేందుకే రెండు జాతుల మధ్య చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఈ అంశంపై భారత బలగాలు ఎందుకు జోక్యం చేసుకోవట్లేదని ప్రశ్నించారు. ఈ రెండు అంశాలపై పార్లమెంటులో లోతైన చర్చ జరగాలని అన్నారు.భారత దేశం లో జరుగుతున్న అప్రకటిత యుద్ధంలో కూడా శాంతి నెలకొల్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతితో గత ప్రభుత్వం తెలంగాణలో కొన్ని డిఫెన్స్ సంబంధించిన పరిశ్రమలకు అనుమతి ఇచ్చారని అన్నారు. సోషలిస్టు విదానంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని



యాదవరెడ్డి నమ్మారని అన్నారు. పదవులకు అనుగుణంగా వారు ఎప్పుడూ నిర్ణయం తీసుకోలేదని.. తెలంగాణ ఏర్పాటుపై యాదవరెడ్డితో సోనియా చర్చించారని అన్నారు. యాదవరెడ్డి ఏనాడూ ఏ విషయాన్ని చెప్పుకోలేదని అన్నారు. శాంతి తనంతట తాను రాదని.. దానికోసం అందరం కృషి చేయాలని, క్షిపణుల కోసం కాకుండా శాంతి కోసం ఖర్చు చేయాలని యాదవరెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రచ్ఛన్న యుద్దాలు కూడా శాంతియుతంగానే జరిగాయని అన్నారు. పార్టీలకు అతీతంగా సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, భారాస, భాజపా నేపథ్యాలున్న పలువురు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మూడో ప్రపంచ యుద్ధం జరుగుతుందేమోననే సంకేతాలు వస్తున్న వేళ శాంతిని కాంక్షిస్తూ ఆ పుస్తకం తేవడం ఆహ్వానించదగ్గ పరిణామమని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి దంపతులను సీఎం సత్కరించారు.

**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 24 :** పట్టణంలో 44 వార్డులో గల మిట్ట కోల సతీష్ భవన్ లో సంఘ జిల్లా కార్యాలయాన్ని మంగళవారం తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కామర్థపు మురళి ప్రారంభించారు. పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షులు మిట్ట కోల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ తెలంగాణ పద్మశాలి సంఘం బలోపేతానికి, సమస్యలపై పోరాడుతానని, సంఘ కుల బాంధవులందరూ ఐక్యంగా ఉండాలని, త్వరలోనే కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ ఏర్పాటు జరిగేలా చూస్తానని.. సంఘం యొక్క కార్యక్రమాలకు.. నాయకులు సభ్యులు చిన్న పెద్ద తేడా అనే లేకుండా పెద్ద ఎత్తున హాజరై అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు. ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం సంఘ ముఖ్య నాయకులు అందరూ పురపాలక సంఘ కమిషనర్ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ అధ్యక్షులు మిట్ట కోల సతీష్, మహిళా అధ్యక్షురాలు నక్క రమాదేవి, ఉపాధ్యక్షులు కోట వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఏలే ప్రభాకర్, కోశాధికారి మిట్ట కోళ్ల మధు, ఎలగందుల శ్రీనివాస్, మిట్ట కోల రవి, యువజన అధ్యక్షులు సిలువేరు సతీష్, వరకాల శ్రీనివాస్, కొండలరావు, చందా హేమలత, కోట నవీన్, కోట ప్రవీణ్ ఏలే వెంకన్న, కోట వీరయ్య పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్లో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు.




**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 24 :** తెలంగాణ నాఫెడ్, మార్కు ఫెడ్ వారి ఆధ్వర్యంలో పిఏసిఎస్ సూర్యాపేట సంఘం ద్వారా కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. మంగళవారం సూర్యాపేట పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వారు మాట్లాడారు రైతులు తేమ 12శాతం,ఇతర పదార్థములు 2 శాతం, దెబ్బ తగిలిన గింజలు 3 శాతం, రంగు పోయినవి కొద్దిగా దెబ్బతిన్న గింజలు 4శాతం, పక్వం కాని ముడుకోని పాము గింజలు 3శాతం, పురుగు పట్టిన గింజలు 1శాతం, ఇతర పంట గింజలు 3శాతం నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండాలని తెలిపారు. రైతులు తమ సరుకులను నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉండేలా చూసుకోవాలని సరుకును అమ్మడానికి తెచ్చే ముందు తాలు గింజలు,కల్తీ గింజలు పొట్టు ఇతర పదార్థాలు లేకుండా శుభ్రపరిస్తే సరుకు నాణ్యత పెరిగి ఆశించిన ధర రావడానికి అవకాశం ఉంటుందన్నారు.కావలసిన ధ్రువీకరణ పత్రాలు పట్టా పాస్ బుక్ జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఏఈవో ధ్రువీకరణ పత్రము కందులను కేంద్రమునకు తీసుకొని రావలసినదిగా నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి సూర్యాపేట మార్కెట్ కమిటీ ఖాసీం,మార్కెఫెడ్ వీరాస్వామి,దేవేందర్, సంఘ సీఈఓ జె. శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

## త్వరలో పెండింగ్ బిల్లులు విడుదల

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబరు 24:** 10 లక్షల లోపు పెండింగ్ లో ఉన్న ప్రజా ప్రతినిధుల బిల్లుల విడుదలకు ఆలోచన చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. సర్పంచులు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు వంటి ప్రజా ప్రతినిధులు 7-12-2023 నాటికి చేసిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు సుమారు 1,300 కోట్ల వరకు ఉన్నాయని తెలిపారు. ఇందులో 10 లక్షలు లోపు బకాయిల విలువ సుమారు 400 కోట్ల వరకు ఉన్నట్టు గుర్తించామని తెలిపారు. సర్పంచులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పడుతున్న ఇబ్బందులను సీఎం రేవంత్ రెడ్డి తో పాటు తాను గమనించి 10 లక్షల లోపు ఉన్న బకాయిలను త్వరలో విడుదల చేయాలని ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వ పెద్దలు స్థానిక సంస్థల్లో ప్రజా ప్రతినిధులతో పనులు చేయించి బిల్లులు పెండింగ్లో పెట్టారని, వారిని వీధులపాలు చేశారని తెలిపారు. ప్రజా ప్రతినిధుల ఇబ్బందులకు కారణమైన టిఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లుల కోసం రోడ్లపైకి వస్తాం, ధర్నాలు చేస్తామని ప్రకటనలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధుల పెండింగ్ బిల్లుల గురించి బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచి అన్నారు.

సమీక్షించినకు సంబంధించి నిర్దిష్టమైన విధానాలతో వెళ్లాలని.. ఎవరూ ప్రశ్నించడానికి తావు లేకుండా ఎఫ్టీఎల్ నిర్ధారణలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువులతో పాటు.. వాటిని అనుసంధానిస్తూ ఉండే కాలువలపైనా చర్చించిన లేక్ ప్రొటెక్షన్ కో ఆర్డినేషన్ కమిటీ. చెరువులు, నాలాలకు సంబంధించిన శాటిలైట్ ఇమేజ్‌లను కూడా ఎన్ ఆర్ ఎస్ సీ( నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్) నుంచి తీసుకుంటున్నామని,



అలాగే సర్వే ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ తెలంగాణ, గ్రామీణ మ్యాప్‌లను కూడా సరి చూసి ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా చర్యలు తీసుకుందామని హైడ్రా కమిషనర్, లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మన్ ఏవీ రంగనాథ్ సూచించారు.

## డబ్బు సంపదనే దేహంగా సిద్దిపేటలో కల్తీ కల్లు



**సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 24 :** సిద్దిపేట జిల్లా పట్టణం పరిసర ప్రాంతాలలో కళ్ళు డిపోలలో కళ్ళు దుకాణంలో కొంతమంది యజమానులు మరియు కల్లు విక్రయించేవారు ప్రభుత్వం నిషేధించిన అల్ప్రాజోలమ్ ను కల్లులో కలిపి వినియోగదారులకు విక్రయించి అక్రమంగా డబ్బులు సంపాదిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని నమ్మదగిన సమాచారంపై టిజిఎన్ ఏబి ఉన్నతాధికారుల ఆదేశానుసారం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీజీ నాబ్) డీఎస్పీలు ఉపేందర్, పుష్పం కుమార్, సోమనాథం, సిద్దిపేట ఏసీపీ మధు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిబ్బందితో కలిసి సిద్దిపేట పట్టణం పరిసర ప్రాంతాలలో ఏకకాలంలో కల్లు డిపోలలో, కల్లు దుకాణాలలో దాడులు నిర్వహించారు 1.భారత్ నగర్ లో ఉన్న కల్లు డిపో, 2 ఇందిరమ్మ కాలనీలో ఉన్న కల్లు దుకాణం, 3 పటేల్ పురం లో ఉన్న కల్లు షాపు నెంబర్-2, 4 రంగదాంపల్లి కల్లు దుకాణంలో దాడులు నిర్వహించి నలుగురిని అరస్టు చేశారు. ఐదుగురు పరారీలో వున్నారు. విరి వద్ద నుండి 13 గ్రాముల అల్ప్రాజోలమ్, 1118 కల్తీకల్లు సీసాలు 800 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకుని, సిద్దిపేట వన్ టౌన్ టూ టౌన్ 3 టౌన్ పోలీసులు కేసులు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు మాట్లాడుతూ అల్ప్రాజోలమ్ ప్రభుత్వం నిషేధించడం జరిగిందని, ప్రభుత్వం నిషేధించిన వస్తువును కొంతమంది కల్లు వ్యాపారస్తులు డబ్బు సంపాదన దేహంగా కల్లులో అల్ప్రాజోలమ్ కలుపుచూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, విరే కాక మరికొందరు పెద్దమనుషులు వున్నారని, త్వరలో వారిని కూడ పట్టుకొని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఎవరైనా కల్లు దుకాణాలలో అల్ప్రాజోలమ్ కలిపిన మరియు కలిగి ఉన్న ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన వారి వివరాలను సెల్ నెంబర్ 8712671111 లేదా ఆంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 కాల్ చేసి తెలుపాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## నేడు భారతరత్న,మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి

### -సుపరిపాలన దినోత్సవం



**( పెండ్యాల రామ్ కుమార్, మంథని ):** అటల్ బిహారీ వాజపేయి డిసెంబర్ 25 1924న మధ్య ప్రదేశ్ లోని గ్వాలియర్ లో జన్మించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన నాయకుడు. ఈయన బ్రహ్మచారి. ఇతను మొదటిసారిగా రెండవ లోక్‌సభ కు ఎన్నికైనారు. మధ్యలో 3వ మరియు 9వ లోక్‌సభలకు తప్పించి 14వ లోక్ సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికైనారు. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీ కి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 1996 లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998 లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999 లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994 లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించారు. ఆయన అనారోగ్య కారణాలవళ్ళ క్రియాశీల రాజకీయాలనుండి తప్పుకున్నారు. ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గానూ భారత ప్రభుత్వం డిసెంబర్ 24, 2014 లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు. ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25 ను సుపరిపాలనా దినం గా భారత ప్రభుత్వం ప్రకటించింది. లివాజ్‌పేయికి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' మార్చి 27 2015 న ప్రదానం చేశారు. లిఅనారోగ్యంతో పూర్తిగా మంచంపై ఉన్న వాజ్‌పేయికి భారత రత్న ప్రదానం చేయడానికి స్వయంగా రాష్ట్రపతే వాజ్‌పేయి నివాసానికి తరలి వచ్చారు.ఈయన ఆగస్టు 16, 2018 న తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల అరెస్ట్..



**భైంసా, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24:** సహజీవనం చేస్తు వరుస దొంగతనాలకు పాల్పడుతున్న జంటని పట్టుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఏఎస్పీ అవినాష్ కుమార్ అన్నారు. మంగళవారం బైంసా పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ నిందితుల గురించి తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పట్టణంలోని శాస్త్రి నగర్ కు చెందిన పులి ప్రదీప్(37) గత రెండు సంవత్సరాల క్రితం తనకు పరిచయమైన భైంసా కు చెందిన కొడాలి వెంకట లక్ష్మి తో సహజీవనం చేస్తూ,సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో వరుస దొంగతనాలకు పాల్పడ్డారు.ఈ నెల 22 తేదీ ఆదివారం రాత్రి కుబీర్ మండలం పార్టీ-బి గ్రామం లో ఉన్న రాజరాజేశ్వర దేవాలయం లో దొంగతనం చేయాలని పథకం పన్ని సోమవారం ఉదయం అందాజ ఒంటి గంటకు కారు నెంబర్ %ఱా16ఖీణ%0980 లో వెళ్ళి దేవాలయం తాళం బద్దలు కొట్టి,అందులో ఉన్న డబ్బులను తీసుకోని అక్కడి నుండి కుబీర్ మీదుగా చొండి గ్రామం లో గల దత్త సాయి టెంపుల్ లో దొంగతనం చేయాలని నిశ్చయించుకుని ఆలయంలో ప్రవేశించగా అక్కడ ఏమి కనబడక పోవడం తో బయట ఉన్న గ్యాస్ సిలిండర్ ను దొంగలించి మహారాష్ట్ర కి పరారయ్యారు. మహారాష్ట్ర లోని భోకర్ లో తమ కార్ నీ రిపేర్ చేయించుకుని,దొంగతనం చేసినడబ్బులను జల్సాలకు వాడుకొని తిరిగి భైంసా వస్తుండగా కుబీర్ మండల కేంద్ర శివారులో నిందితులను కుబీర్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా గత కొంత కాలంగా నిర్మల్ జిల్లాలోని కుబీర్, బైంసా,ముధోల్, బాసర, నర్సాపూర్ (జి) మండలంలో దొంగతనాలు చేస్తున్నట్లు నేరం ఒప్పుకున్నారు. ఇప్పటివరకు నిందితులపై వివిధ స్టేషన్ లలో 8 కేసులు నమోదు అయ్యాయని పేర్కొన్నారు.నిందితులను పట్టుకోవడంలో భైంసా రూరల్ సిఐ నైలు, కుబీర్ ఎస్సై రవీందర్,ఏఎస్ఐలు రాందాస్,దేవ్ రావు కానిస్టేబుల్ దీపక్ సింగ్, చాకచక్యంగా వ్యవహరించినందుకు జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించారని తెలిపారు.ప్రస్తుతం నిందితుల వద్ద దాదాపు పదివేల పైనే డబ్బులు రికవరీ చేశామని, మిగతాది రికవరీ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే దొంగిలించిన చోట్ల దొరికిన బంగారు ఆభరణాలపై రుణాలు సైతం తీసుకున్నారని తెలిపారు.

## ముక్కోటి పనులు వేగంగా పూర్తి చేయాలి



**భద్రాచలం, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24:** ముక్కోటి పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం భద్రాచలంలోని ముక్కోటి ఏర్పాట్లను ఆయన ఆర్ డి ఓ దామోదర్ రావు, ఈ ఓ రమాదేవి తో కలిసి పరిశీలించారు. ఈనెల 31 నుంచి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతున్న దృష్ట్యా అధికారులు సమన్వయంతో పనిచేయాలని,పనులు వేగవంతం చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ కోరారు. వచ్చే ఏడాది జనవరి 9న జరగబోయే తెప్పోత్సవం కార్యక్రమానికి సంబంధించి స్వామివారిని నదీ విహారం జరిపేందుకు ఉపయోగించే హంస వాహనాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఉత్తర ద్వారం, గ్యాలరీల ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు ప్రతి భక్తునికి త్రాగునీరు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. భద్రాద్రిలో జరిగే వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఆన్లైన్ లో పొందుపరిచిన టిక్కెట్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఉత్తర ద్వారంలో స్వామివారిని ప్రత్యక్షంగా దర్శించే వారి కోసం స్థానికంగా టికెట్ కౌంటర్లను పెంచి అందరికీ అందుబాటులో ఉంచాలని కలెక్టర్ కోరారు.

## ఇందిరమ్మ గృహాలను సర్వే చేయాలి

**కమాన్‌పూర్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24:** ప్రతి దినం 50 ఇందిరమ్మ గృహాలను సర్వే చేయాలని మంథని డిఎల్పిఓ కొమ్మెర సతీష్ ఆదేశించారు.డి ఎల్ పి ఓమంథని కొమ్మెర సతీష్ కుమార్ రామగిరి మండలం నుందిల్ల గ్రామాములో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆకస్మిక సందర్శన చేసి పరిశీలించారు. రోజుకి 50 ఇండ్లు సర్వే తగ్గకుండా చెయ్యాలి అని, అలాగే సర్వే జరుగుతున్నా క్రమంలోనే 100%ఇంటి పన్నులు వసూలు చెయ్యాలని ఆదేశించి నారు మరియు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఈ నెల 30 వరకు పూర్తి చేయాలని, ప్రతి రోజూ సర్వే ను ఉదయం 7 గంటల కే ప్రారంబించాలని ఇట్టి సర్వే ను అతి ముఖ్యమైనది గా భావించి గడువు తేది లోగా పూర్తి చేయాలని సర్వే పూర్తి అయ్యేంత వరకు ఎటువంటి సెలవులు ఉండవని ఆదేశించినారు ఆదేశి%శీ%చినారు. తదానంతరం గ్రామములో జరుగుచున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి ఆదేశించి సిబ్బంది కి తగు సూచనలు జరిచేసినారు వారి వెంట సంబంధిత పంచాయతీ కార్యదర్శి బి రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24,: శాసన సభ సమావేశాలు వాడి వేడిగా ముగిసాయి.. ఒకవైపు ప్రజాపాలనతో ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకుపోతుంది. రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పక్క ప్రణాళికలతో పాచికలు కదుపుతోంది. మరోవైపు అందుకు భిన్నంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల వ్యవహారం కనిపిస్తోంది. ఒకరు తానా అంటే మరొకరు తందాన అన్నట్టుగా అసెంబ్లీ సమావేశాల్లో ఆ రెండు పార్టీలు చేసిన వ్యవహారాన్ని టీవీ సిరియల్‌ల్లా చూస్తూ ప్రజలు నవ్వుకుంటున్న పరిస్థితి. తెలంగాణ పార్టీ అధ్యక్షుడిని ఎంపిక చేయడానికి మల్లగుల్లాలు పడుతుంది బీజేపీ అధిష్టానం. సమర్థుడైన నేత కోసం ఢిల్లీ పెద్దలు అన్వేషిస్తుంటే.. ఆ పార్టీకి ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు ఎవరి దారి వారిదన్నట్లు వ్యవహరిస్తూ.. బీఆర్ఎస్ తోకలని ముద్ర వేయించుకుంటున్నారు.ఆ క్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎంపిక అంశం రోజుకొక మలుపు తిరుగుతోంది. నిన్నటి దాక బీసీకి ఇస్తారా..? రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తారా.? ఏ సామాజిక వర్గానికి ఇస్తారు అనేది సస్పెన్స్‌గా ఉండేది. కానీ ఆ పార్టీ ఎమ్మెల్యేలు చెబుతున్న లెక్కల ప్రకారం చూస్తుంటే .. అధిష్టానం లైన్ దాటకుండా మత ప్రాతిపదికన ఉన్న నేతలనే అధ్యక్ష పదవి కోసం ఎంపిక చేస్తారన్న చర్చ మొదలైంది. ఎందుకంటే ఉన్న 8 మంది ఎమ్మెల్యేలలో అధ్యక్ష ఎంపికపై కేవలం కొంత మంది ఎమ్మెల్యేల అభిప్రాయం మాత్రమే తీసుకున్నారంట. అందులో ప్రధానంగా పైడి రాకేష్ రెడ్డి, రాజసింగ్‌లకు మాత్రమే అధిష్టానం అధ్యక్ష పదవి ఆఫర్ ఇచ్చిందంట. కీలకమైన పార్టీ అధ్యక్ష పదవిపై మిగతా ఎమ్మెల్యేల అధ్యక్షులు ఎవరో తేలిపోయిందని, సంక్రాంతి తరువాత కొత్త అధ్యక్షుడు రాబోతున్నారని .. రాష్ట్రంలో పార్టీ చాలా బలహీనంగా ఉందని.. పార్టీ బలోపేతం కావల్సిన అవసరం ఉందని.. అందులో భాగంగానే ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ మూడు జిల్లాలకు ఇన్చార్జ్‌గా ఇవ్వమని అధిష్టానాన్ని అడిగానని పైడి రాకేష్‌రెడ్డి అంటున్నారంట.అధిష్టానానికి పైడి రాకేష్‌రెడ్డి చేసిన ప్రతిపాదన తెలియడంతో పార్టీ వర్గాలు ఆయనపై గుర్రుగా ఉన్నాయి. అంతేకాదు అధ్యక్ష పీఠం ఎక్కేవారు మత మీటర్ లేకుండా కిలో మీటర్ కూడా నడవలేని నేతల కోసమే అధిష్టానం వేతుకుందా? అనే డైలమాలో పార్టీ శ్రేణులు ఉన్నాయి. అయితే మరోవైపు పైడి రాకేష్ రెడ్డి ఏంటి, అధిష్టానం ఆయనకు అధ్యక్ష పదవి ఆఫర్ చేయడమేంటి?..ఆయన వద్దనడమెంటి? ఎవరి పాటికి వారు అధ్యక్ష పదవి, పార్టీ బలహీనతల గురించి ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతుం దటంపై రాష్ట్ర నాయకత్వం గుర్రుగా ఉందంట. ఏదేమనా నిజంగా అధిష్టానం ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకే ప్రెసిడెంట్ పోస్టు ఆఫర్ ఇచ్చి ఉంటే.. రాకేష్‌రెడ్డి వద్దనడంతో.. రాజాసింగ్ కొత్త అధ్యక్షుడవుతారా? అన్నది పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది.మొత్తం ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు అటూ అసెంబ్లీలో, ఇటూ మీడియా ముందు ఎవరు, ఎప్పుడు, ఏం మాట్లాడుతున్నారో తెలియక ? ఇటు సొంత పార్టీతో పాటు, అటూ అధికార, విపక్ష పార్టీల్లో నవ్వుల పాలు అవుతున్నారనే టాక్ బలంగా వినిపిస్తుంది. మరి తెలంగాణలో అధికారంపై బోల్డు ఆశలు పెట్టుకున్న ఢిల్లీ కమలనాథులు ఇక్కడ నేతలను ఎప్పటికి? ఎలా? గాడిలో పెడతారో చూడాలి

# ఎదురు తిరిగిన సుపారీ హత్య

కరీంనగర్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: జగిత్యాల జిల్లాలో ముంబై గ్యాంగ్ స్టర్ రాహుల్ సూర్య ప్రకాష్ సింగ్ దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడు స్వస్థలం ఉత్తర ప్రదేశ్. జగిత్యాల జిల్లా నేరెళ్ళకు చెందిన తోకల గంగాధర్ అనే వ్యక్తిని హత్య చేసేందుకు సుపారీ కుదుర్చుకున్నాడు. ఐదు లక్షలకు ఒప్పందం చేసుకున్నాడు. చివరి నిమిషంలో హత్య ప్లాన్ మారింది. హత్య అవసరం లేదన్నా ఒప్పందం ప్రకారం ఐదు లక్షలు ఇవ్వాల్సిందేనని గ్యాంగ్‌స్టర్ పట్టుబట్టాడు. లేకుంటే మీ అయ్యను చంపుతానని బెదిరించాడు. అనుకున్నంత పని చేస్తాడని భావించి సుపారీ తీసుకున్న వ్యక్తినే హత్య చేసి దహనం చేశాడు. చివరకు నిందితులు భయపడి పోలీసులకు లొంగిపోయడంతో హత్య దహనం వెలుగులోకి వచ్చింది.ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన మెరుగు లక్ష్మణ్, కమలాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ళ గోపాల్ ఇద్దరు మంచి స్నేహితులు. వీరు ముంబైలో కల్లు బిజినెస్ చేస్తున్నారు. ఇటీవల కొంతకాలం నుంచి మెరుగు లక్ష్మణ్ మరదల్ని నేరెళ్లకు చెందిన తోకల గంగాధర్ అనే వ్యక్తి వేధిస్తున్నాడు. ఈ క్రమంలో పలుమార్లు హెచ్చరించినా అతడి ప్రవర్తనలో మార్పు రాలేదు. దీంతో గంగాధర్ ను ఎలాగైనా చంపేసి తన మరదలకు ప్రశాంత జీవనం అందించాలని అనుకున్నాడు. ఈ విషయాన్ని తన స్నేహితుడైన నేరెళ్ల గోపాల్ కు తెలిపి గంగాధర్ ను చంపడానికి ఎవరితోనైనా మాట్లాడాలని కోరాడు.గోపాల్ తనకు తెలిసిన యుపికి చెందిన రాహుల్ సూర్య ప్రకాష్ సింగ్ ముంబైలో గ్యాంగ్ స్టర్ అని, అతడికి సుపారీ ఇస్తేనే హత్య చేయడానికి ఒప్పు కుంటాడని గోపాల్, లక్ష్మణ్ తో చెప్పాడు. రూ.5 లక్షల సుపారీ ఇవ్వడానికి లక్ష్మణ్ ఒప్పుకోగా గోపాల్ ఈ విషయాన్ని గ్యాంగ్ స్టర్ రాహుల్ ప్రకాష్ సింగ్ కు వివరించగా ఆయన డీల్ ఒకే చేశారు. ఇంకేముంది మర్డర్ చేయడానికి డేట్, టైం అన్ని సెట్ చేసుకున్నారు. కాగా, ఇంతలోనే కథ అడ్డం తిరిగింది.గ్యాంగ్ స్టర్ సుపారీ డబ్బులు ఇవ్వాలని ఓ రోజు గోపాల్, లక్ష్మణ్ లకు ఫోన్ చేశాడు. ఎవరిని హత్య చేయాల్సిన అవసరం లేదు, డబ్బులు ఇవ్వాల్సిన పని లేదని ఇద్దరూ గ్యాంగ్ స్టర్ కు తేల్చి చెప్పారు. దీంతో గ్యాంగ్ స్టర్ రాహుల్ ప్రకాష్ సింగ్ సుపారీ మేరకు డబ్బులు ఇవ్వాలని గోపాల్ కు వార్నింగ్ ఇచ్చాడు. డబ్బులు ఇవ్వకపోతే మీ తండ్రి రమేష్ ను చంపుతా అంటూ బెదిరించాడు. దీంతో భయాందోళనకు గురైన గోపాల్ డీల్ ప్రకారం నీ సుపారీ ఇచ్చేస్తానని ఈనెల12న నేరెళ్లకురావాలనికోరగా రాహుల్ వచ్చాడు.ఈనెల 13నఅర్ధరాత్రి సమయంలో గోపాల్ నేరెళ్లకు చెందిన గండికోట శేఖర్ తో కలిసి రాహుల్ ప్రకాష్ సింగ్‌ను నేరెళ్ల సాంబశివ గుడి వద్దకు తీసుకెళ్లి అందరూ కలిసి మద్యం సేవించారు. ఈ సమయంలో రాహుల్ కు శేఖర్ మాటల్లో పెట్టగా గోపాల్ పెద్ద బండరాయితో రాహుల్ సూర్య ప్రకాష్ సింగ్ తలపై మోదీ హత్య చేశాడు. ఈ విషయం వెలుగులోకి రావద్దనే ఆలోచనతో శవాన్ని సమీపంలో ఉన్న బట్టపెల్లి పోతారం అడవుల్లోకి తీసుకెళ్ళి, శవాన్ని పెట్రోల్ పోసి కాల్చి వేశారు.శవం పూర్తిగాకాలిందో,లేదోనని మరుస టి రోజు నిందితులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. సగం కాలిన శవాన్ని మళ్లీ కట్టెలు వేసి పూర్తిగా దగ్ధం అయ్యాక ఇంటికి వెళ్లారు. ఈ విషయం ఆ నోటా ఈ నోటా బయటకు పొక్కి పోలీసులకు తెలిసింది.నేరెళ్ళలో ముంబాయి గ్యాంగ్ స్టర్ హత్యకు గురి కావడంతో స్థానికంగా కలకలం సృష్టించింది. భయంతో నిందితులు ఇద్దరు నేరెళ్ళ గోపాల్, గండికోట శేఖర్ పోలీసులకు లొంగిపోయారు. రాహుల్ సూర్య ప్రకాష్ సింగ్ ను తామే హత్య చేశామని పోలీసులకు చెప్పారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. ఘటన స్థలాన్ని సందర్శించి హత్యకు గురై దహనమైన రాహుల్ చితాభస్మాన్ని సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించారు. డీఎస్పీ రఘుచందర్, సీఐ రాంనరసింహారెడ్డి ఆధ్వర్యంలో హత్య సీన్ ను రీ కన్స్ట్రక్షన్ చేశారు. ఇద్దరిని అరెస్టు చేసి కటకటాల వెనక్కి పంపించారు.జగిత్యాల జిల్లాలో సుఫారీ ఇచ్చిన వారి చేతుల్లోనే గ్యాంగ్ స్టర్ హత్యకు గురి కావడం సంచలనం రేపింది. జరిగిన ఘటన గురించి తెలుసుకుని ఆందోళనకు గురయ్యారు. ప్రశాంతంగా పొలం పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్న పల్లె జనం సుఫారీ హత్య ఘటన వెలుగులోకి రావడంతో ఉలిక్కిపడ్డారు.

# ఆ ఒక్క సంఘటనతోనే వెళ్లిపోతారా?

## టాలీవుడ్ తరలిపోతుందంటూ..బ్లాక్‌మెయిల్ ప్రచారాలు

హైదరాబాద్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్24 : పుష్ప-2 విడుదల, సంధ్య థియేటర్ ఘటన ఇప్పుడు టాలీవుడ్‌ను వణికిస్తోంది. దీంతోకొందరు టాలీవుడ్ ఆంధ్రప్రేదశ్ కు తరలి వెళ్లిపోతుందని గత వారం రోజుల నుంచి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఇదంతా ఓ పథకం ప్రకారం బ్లాక్‌మెయిల్చేసే ప్రచారంగా చూడాలి.తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌లో పాతుకుపోయిది . మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయి. ఇండస్టీ అంటే ఒక్క షూటింగ్ కాదు. ఆ షూటింగ్ కథకు అవసరంగా ఎక్కడైనా జరుగుతుంది. ఏపీలో జరుగుతుంది.. అమెరికాలో కూడా జరుగుతుందని చెబుతున్నారు. ఇంకెక్కడైనా ఫిల్మ్ ఇండస్టీ అభివృద్ధి చెందవచ్చు కానీ ఇక్కడి నుంచి పోయి అక్కడ స్థిరపడుతుందని ఎవరూ అనుకోలేరు. ఏపీలో సినీ ఇండస్టీ డెవలప్ కావాలంటే ఎన్నో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కావాల్సి ఉంది. అది ప్రభుత్వం చేతుల్లో లేదు. అవకాశాల్ని బట్టి డెవలప్ కావాలి. అంటే.. ఇండస్టీ హైదరాబాద్ నుంచి కదిలే అవకాశం లేదు.కానీ ఏపీలో అభివృద్ధి చెందవచ్చు. ఆ అభివృద్ధి హైదరాబాద్ లో సినీ ఇండస్టీపై ఎలాంటి ప్రభావం చూపదని అంటున్నారు. ఒకప్పుడు అరవై రోజుల్లో సినిమా తీసేసేవారు. ఎక్కువగా స్టూడియోల్లో షూటింగులు జరిగిపోయేవి . రాను రాను సినిమాల తీరు మారిపోయింది. ఇప్పుడు స్టూడియోల్లోనూ దాదాపుగా అన్ని సినిమాలుక ప్రత్యేకమైన సెట్లు వేస్తున్నారు. ఔట్ డోర్ షూటింగ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే ప్రి ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ మొత్తం హైదరాబాద్ నుంచే సాగుతుంది. ఇండస్టీ ఓ విలక్షణమైనది . సినిమా రంగానికి చెందిన వారు ఒకరిద్దరికి సమస్యలు వచ్చినప్పుడు ఇలా వ్యాఖ్యానించడం కామనేనని కానీ..ఒక్కరు కూడా కదలరని అంటున్నారు. దీనికి సాక్ష్యం ప్రముఖ నిర్మాత నాగవంశీ వ్యాఖ్యలే. తాను ఏపీకి వెళ్లి ఏం చేస్తానని నిర్మోహమాటంగా ఆయన ప్రకటించేశారు. సినీ పరిశ్రమను ఏపీలో విస్తరించడానికి తన వంతు సహకారం అందిస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. తాజాగా జరుగుతున్న పరిణామాలతో సినిమా ఇండస్ట్రీకి ఏపీ స్వాగతం పలుకుతుందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. అంతకు ముందు నుంచే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇండస్టీ ఏపీకి వెళ్లిపోవాలని సలహాలివ్వడం ప్రారంభించారు. ఈ పరిణామాలతో ఏపీకి ఫిల్మ్ ఇండస్టీ అన్న ప్రచారం ఊపందుకుంది. ఏపీకి ఫిల్మ్ ఇండస్టీ అనే ప్రచారంతో తెలంగాణ ప్రభుత్వ పెద్దలు కూడా తీవ్రంగానే స్పందించారు. తమకు సినీ పరిశ్రమపై ఎందుకు కోపం ఉంటుందని ప్రశ్నించారు. అర్జున్ విషయంలో చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటున్నారని .. సినిమా రంగానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని చెబుతున్నారు. ఏపీకి సినీ పరిశ్రమ అని ప్రచారం చేయడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఆలా మాట్లాడుతున్న వారిపై ఘాటు విమర్శలు చేశారు. మరో వైపు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి కూడా అదే చెబుతున్నారు. ఇండస్టీ ఎక్కడికి పోదని స్పష్టం చేశారు.

భారతీయులకు ప్రియమైన వంటకంగా నిలిచింది. ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబర్ 22 వరకు 8.3 కోట్ల బిర్యానీలు ఆర్డర్ చేయగా.. ప్రతి నిమిషానికి 158 బిర్యానీలు, సెకనుకు రెండు బిర్యానీలు ఆర్డర్ చేశారు. దీని తర్వాత, దోస 2.3 కోట్ల ఆర్డర్‌లతో రెండవ స్థానంలో నిలిచింది. స్విగ్గి 'ఫుడ్ ట్రెండ్ రిపోర్ట్' ప్రకారం.. బిర్యానీ వరుసగా తొమ్మిదవ సంవత్సరం అత్యధికంగా ఆర్డర్లు సాధించింది. 4.9లక్షల చికెన్ బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లుగా పేర్కొంది. ఇందులో హైదరాబాదీలు అత్యధికంగా చికెన్ బిర్యానీని 97 లక్షలకుపైగా ఆర్డర్ చేశారు. ఆ తర్వాత 77 లక్షల ఆర్డర్లతో బెంగళూరు రెండో స్థానంలో, 46 లక్షల ఆర్డర్లతో చెన్నై మూడో స్థానంలో నిలిచాయి. రాత్రి సమయంలో ఎక్కువగా తిన్న ఫుడ్‌లలో చికెన్ బర్గర్ నిలిచింది. రాత్రి 12 నుంచి 2 గంటల మధ్య 18.4లక్షల చికెన్ బర్గర్ ఆర్డర్లు వచ్చాయని స్విగ్గీ రిపోర్ట్ పేర్కొంది. ఇక మసాలా దోసలో బెంగళూరు ఆదిపత్యాన్ని కొనసాగించింది. బెంగళూరు వాసులు జనవరి ఒకటి నుంచి నవంబర్ 22 మధ్య 25లక్షల దోసెలను ఆర్డర్ చేశారు. ఢిల్లీ, చండీగడ్, కోల్‌కతాలో చోలే, ఆలూ పరాఠా, కచోరీలకు ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. ఇక బెంగళూరుకు చెందిన ఓ స్విగ్గీ యూజర్ ఏకంగా ఏడాదిలో



పాస్తా కోసం రూ.49,900 వెచ్చించాడు. దాదాపు 55 ఫెటుక్సిన్ ఆల్ఫ్రెడో, 40 మాక్, చీజ్.. 30 స్పఘెట్టి కోసం ఆర్డర్ పెట్టాడు. ఈ ఏడాది లంచ్ కోసం కంటే డిన్నర్‌కి 29శాతం ఎక్కువగా 21.5 కోట్లు ఆర్డర్లు వచ్చాయి. 24.8 లక్షల ఆర్డర్‌లతో చికెన్ రోల్ అత్యంత ఇష్టపడే స్నాక్‌గా నిలిచింది. 16.3 లక్షల ఆర్డర్లతో చికెన్ మోమోస్ రెండో స్థానంలో, 13 లక్షల ఆర్డర్లతో పొటాటో ఫ్రైస్ మూడో స్థానంలో నిలిచాయి. నివేదిక ప్రకారం, %ూఱశ్రీస్త్రఎ% డెలివరీ బాయ్స్ మొత్తం 1.96 బిలియన్ కిలోమీటర్లు ప్రయాణించారు. ఈ లెక్కన కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు 5.33లక్షల సార్లు ప్రయాణించడంతో సమానమని పేర్కొన్నారు. ముంబయికి చెందిన కపిల్ కుమార్ పాండే అత్యధికంగా 10,703 ఆర్డర్‌లను డెలివరీ చేశారు. కోయంబత్తూరుకు చెందిన కాళీశ్వరి ఎం మహిళ 6,658 ఆర్డర్‌లను డెలివరీ చేసి అగ్రస్థానంలో నిలిచినట్లు నివేదిక పేర్కొంది.

# టాలీవుడ్ ఏపీకి వెళ్లొద్దు..

## వైరల్ అవుతున్న మంత్రి రిక్వెస్ట్

హైదరాబాద్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: తెలంగాణలో పుష్ప2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన ఘటన రాజకీయం రంగు పులుముకుంటోంది. ఈ ఘటనలో రేవంతి అనే మహిళ మరణించింది. ఆమె కుమారుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై తెలంగాణ సీఎం అసెంబ్లీలో ప్రకటన చేయడం.. తర్వాత అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టడంతో వివాదం మొదలైంది.తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి విడుదలైన పుష్ప 2 సినిమా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. రికార్డులు కొల్లగొడుతోంది. అయితే ఘన విజయాన్ని తెలుగు ఇండస్ట్రీ ఎంజాయ్ చేయలేకపోతోంది. ముఖ్యంగా సినిమా హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ సంబరాలకు దూరంగా ఉంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం బెనిఫిట్‌షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనే కారణం. బెనిఫిట్ సో చూసేందుకు డిసెంబర్ 4న అర్ధరాత్రి అర్లు అర్జున్ థియేటర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతిచెందింది. ఆమె కొడుకు రోహిత్ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ తరుణంలో సంధ్య థియేటర్ యాజమాన్యంతోపాటు సినిమా హీరో అల్లు అర్జున్‌పైనా పోలీసులు కేసు నమోదు చేశారు. అర్జున్‌ను అరెస్టు కూడా చేశారు. బెయిల్‌పై విడుదలయ్యారు. ఇప్పుడిప్పుడే వివాదం సర్దుకుంటోంది. ఈక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు, ఆ వెంటనే అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టడంతో వివాదం మళ్లీ మొదటికొచ్చింది.సీఎం రేవంత్‌రెడ్డి అల్లు అర్జున్ తీరును తప్పు పడుతుండగా, సీఎం సన్నిహితుడైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాత్రం తెలుగు సినిమా ఇండస్ట్రీ హైదరాబాద్‌లోనే ఉండాలని రిక్వెస్ట్ చేశారు. డిసెంబర్ 4న అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు రావడం, అక్కడ తొక్కిసలాట జరగడం, మహిళ మృతి, బాబు స్పృహతప్పడం వంటి ఘటనలపై హైదరాబాద్ సీపీ సీవీ.ఆనంద్ వీడియో విడుదల చేశారు. దీంతో ఇండస్ట్రీ హైదరాబాద్ నుంచి తరలిపోతుందన్న ప్రచారం జోరందుకుంది. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. అల్లు అర్జున్ డిసెంబర్ 4న రోడ్‌షో చేశారా లేదా అనేది వీడియో చూస్తే అర్థమవుతుందన్నారు. పోలీసులు పర్మిషన్ ఇచ్చారా లేదా.. సంధ్య థియేటర్ నుంచి కారులో నిలబడి అభిమానులకు అభివాదం చేయడం తదితర విషయాల్లో వాస్తవాలు అల్లు అర్జున్‌కు కూడా తెలుసని చెప్పారు.సినీ ఇండస్ట్రీని సీఎం టార్గెట్ చేయలేదని శ్రీధర్‌బాబు తెలిపారు. అరెస్ట్ అయినందుకు అల్లు అర్జున్‌ను పరామర్శిస్తున్న సినీ ప్రముఖులు బాధిత కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని సీఎం ఆవేదన చెందారన్నారు. అందుకే ఆరోజు జరిగిన ఘటనపై అసెంబ్లీలో బాధతో మాట్లాడారని చెప్పుకొచ్చారు. సినిమా ఇండస్ట్రీ ఇక్కడే ఉండాలన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలు, రాయితీల విషయంలో ఎలాంటి వివక్ష ఉండదని స్పష్టం చేశారు. తెలుగు సినిమా ఇండస్ట్రీ తరలిపోతుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మంత్రి శ్రీధర్‌బాబు చేసిన రిక్వెస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై తెలుగు సినీ అభిమానులు, నెటిజన్లు స్పందిస్తున్నారు. అల్లు అర్జున్‌ను టార్గెట్ చేయడం వెనుక కుట్ర ఉందని చాలా మంది భావిస్తున్నారు. ఈమేరకు కామెంట్ చేస్తున్నారు. పొరపాటున జరిగిన దానికి ఈ కేసులో ఏ11గా ఉన్న అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

# విజయవంతంగా వందే భారత్ స్లీపర్ ట్రయల్ రన్..

గ్వాలియర్, యదార్థవాది ప్రాతినిధి, : ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్యాసింజర్ ట్రెయిన్‌ను విజయవంతంగా పరీక్షించారు. మధ్యప్రదేశ్‌లోని కజురహో-ఉత్తరప్రదేశ్‌లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజులపాటు ట్రయల్‌రన్ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం చెన్నై ఐసీఎఫ్ నుంచి కజురహో చేరిన వందేభారత్ స్లీపర్ రైలు.. శనివారం అక్కడి నుంచి మహోబాకు చేరుకున్నది. మరుసటి రోజు కజురహో నుంచి తిరిగి మహోబాకు వచ్చింది.ఎస్ఆర్‌డీవో ఆధ్వర్యంలో జరిగిన ఈ ట్రయల్ రన్‌లో రైల్వే టెక్నికల్ టీమ్‌తోపాటు, ఐసీఎఫ్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా కజురహోకు వెళ్తున్న సమయంలో గంటకు 115 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లిన రైలు.. తిరుగు ప్రయాణంలో 130 కి.మీ. వేగంతో నడిచింది. ఈ సందర్భంగా అధికారులు సాంకేతిక అంశాలను పరిశీలించారు. అయితే వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. కాగా ఈ రైలు వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకురావాలని ఇండియన్ రైల్వే భావిస్తున్నది. దీనికోసం పది రైళ్లను సిద్ధం చేస్తున్నది.వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హొటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో



దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో..: ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలు ఈ మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది. రైలులో ఆటోమేటెడ్ డోర్లు ఏర్పాటు చేశారు. టాయిలెట్‌లో ఎలాంటి బయటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది. ప్రతి కోచ్‌లో సీసీ కెమెరాలు..: ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది. అయితే, వందే భారత్ తొలి రైలు ట్రయల్ రన్ మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో జరుగనున్నది తెలుస్తున్నది. రైల్వే డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (%=ఱూూ%) పర్యవేక్షణలో ట్రయల్ జరుగనున్నది. రైలు స్థిరత్వం, వైబ్రేషన్, డైనమిక్ పనితీరును ట్రయల్స్‌లో అంచనా వేయనున్నారు.

## మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే

నర్సంపేట, 24 డిసెంబర్ : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మంగళ వారం కుటుంబ సమేతంగా వేములవాడ రాజన్న ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు.సంబంధిత ఆలయ అధికారులతో పాటు, పూజారులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# మూడు పార్టీలు.. 2024 రౌండప్...

# తగ్గేదెలే..

హైదరాబాద్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: మరికొన్ని రోజుల్లో 2024 కాలగర్భంలో కలవబోతోంది. రాజకీయ సంచలనాలతోనే 2024లో అడుగు పెట్టాం. అప్పుడే 12 నెలలు గడిచాయి. ఎన్నికలు ముగిసినా.. ఏడాదంతా తెలంగాణ రాజకీయాలు మంచి కాకమీద కొనసాగాయి. కాంగ్రెస్‌లో జోష్ కనిపించగా, బీఆర్ఎస్‌కు కష్టాలు తప్పలేదు. ఇక బీజేపీ స్లో అండ్ స్టడీ అన్నట్లుగా రాజకీయాలు సాగుతున్నాయి. ప్రస్తుతం ఏ పార్టీ సంతృప్తిగా, సంతోషంగా లేదు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నెల రోజులకు కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టాం. ఏడాదంతా సాఫీగా సాగిపోతుందని అంతా అనుకన్నారు. రాజకీయాలు కొన్నాళ్లు సైలెంట్ అవుతాయని భావించాం. కానీ, తెలంగాణలోని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ ఎక్కడా తగ్గడం లేదు. అలసట లేకుండా ఎన్నికల తర్వాత కూడా అగ్రెసివ్ రాజకీయాలు నడుపుతున్నాయి. లోక్‌సభ ఎన్నికలు ఉండడంతో మూడు పార్టీలు దూకుడు కొనసాగించాయి. అలుపెరగని రాజకీయాలు చేశాయి. పార్లమెంటు ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్, బీజేపీకి అనుకూలంగా రాగా, బీఆర్ఎస్‌ను తీవ్రంగా నిరాశపర్చాయి. కనీసం ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా పార్టీలు హైస్పీడ్ పాలిటిక్స్ కొనసాగిస్తున్నాయి. లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ డక్ ఔట్ అయింది. 17 లోక్‌సభ స్థానాల్లో ఒక్కటి కూడా గెలుచుకోలేకపోయింది. కాలి తుంటి ఎముక విరిగినా లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి సత్తాచాటాలని గులాబీ బాస్ కేసీఆర్ అనుకున్నారు. ఈమేరకు బస్సుయాత్ర చేశారు. అధికార కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. కానీ పసలేని విమర్శలతో బీఆర్ఎస్‌కు ఎలాంటి లాభం జరుగలేదు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తుంది, చక్రం తిప్పుతామని ఇలా ఎన్నెన్నో చెప్పారు. కానీ, ఎన్నికల ఫలితాలు గులాబీ పార్టీకి షాక్ ఇచ్చాయి. ఒక్క సీటుకూడా గెలుచుకోలేదు. మరీ దారుణం ఏమిటంటే? సంగానికిపైగా సీట్లులో డిపాజిట్ కోల్పోయింది. ఈ పరిణామాన్ని బీఆర్ఎస్ అస్సలు ఊహించలేదు. ఇక ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ చెరో 8 స్థానాలు గెలుచుకున్నాయి. హైదరాబాద్‌లో పాగా వేయాలనుకున్న బీజేపీ ఆశలు నెరవేరలేదు. ఎంఐఎం తన ఒక్క స్థానం నిలబెట్టుకుంది. బీఆర్ఎస్ ఓటుబ్యాంకు లోక్‌సభ ఎన్నికల సయంలో మొదలైన వలసలు లోక్‌సభ ఎన్నికల తర్వాత వరకు కొనసాగాయి. గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు 10 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేపై అనర్హత వేటు కోసం బీఆర్ఎస్ చేసిన ప్రయత్నాలు కూడా బెడిసి కొట్టాయి. పార్టీకి రిలీఫ్ ఏమిటంటే.. కేటీఆర్, హరీశ్‌రావు యాక్టివ్‌గా పోరాడడమే.2023 నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లోసంచలన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు 2024 పెద్దగా నష్టం చేకపోయినా.. చెప్పుకోదగిన లాభం కూడా చేయలేదు. పైగా అసంతృప్తి కొనసాగుతోంది. పార్లమెంటు ఎన్నికల్లో 13 గెలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కానీ, కేవలం సింగిల్ డిజిట్ 8కే పరిమితమైంది. బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన బలమైన నేతలను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. కానీ 8 స్థానాలకే పరిమితమైంది. ఇక మంత్రివర్గ విస్తరణ జరగడం లేదు. 12 మందితో ప్రభుత్వం ఏర్పాటు చేయగా, ఇప్పటికీ అదే కొనసాగుతోంది. మంత్రి పదవుల కోసం వేచి చూస్తున్న వారిలో అసంతృప్తి పెరుగుతోంది. ఇక బీఆర్ఎస్ అధికార పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అన్నిరకాలుగా దాడిచేస్తోంది. ఇక ఇటీవలే తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించారు. దీంతో ఎవరికి లబ్ధికలుగుతుందో చూడాలి. తెలంగాణలో బీజేపీ స్లో అండ్ స్టడీ ఫార్ములాను అనుసరిస్తోంది. బండిసంజయ్ అధ్యక్షుడిగా పార్టీని పరుగులు పెట్టించారు. కానీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధిష్టానం సంజయ్‌ను తప్పించి కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. కిషన్‌రెడ్డి నాయకత్వంలో పార్టీకి పెద్దగా ప్రయోజనాలు చేకూరలేదు. అయినా లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు బీజేపీకి భారీగా ఓట్లు వేశారు. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి కలిసి వచ్చాయి. కేంద్ర మంత్రిగా, తెలంగాణ అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు నిర్వహించడం లేదు. సీనియర్లు, పాత, కొత్త నేతల మధ్య సమన్వయం కుదరడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ 8 స్థానాలుగ ఎలిచింది. బీజేఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విఫలమయ్యాడు. అదికూడా బీజేపీకి మైనస్‌గా మారింది. 2025లో అయినా బీజేపీ జాతకం మారుతుందో లేదో చూడాలి.



హైదరాబాద్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: మనం ఆరోగ్యంగా ఉండటంలో ఆహారం కీలకపాత్ర పోషిస్తుందన్న విషయం తెలిసిందే. అయితే ప్రపంచంలోనే ఎక్కువ మంది శాకాహారులు ఉన్న దేశంగా ఇండియాకు పేరున్నప్పటికీ, ఇక్కడ మాంసాహారులు కూడా అదేస్థాయిలో ఉంటున్నారని 2015 -16 సంవత్సరంలో నిర్వహించిన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే సర్వే పేర్కొన్నది. కాగా ప్రస్తుతం ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సర్వే ప్రకారం.. భారత్‌లో దాదాపు 85 శాతం మాం సాహారులు ఉన్నారు. కాగా వారానికి యావరేజ్‌గా 78 శాతం మంది మహిళలు, 70 శాతం మంది పురుషులు నాన్ వెజ్ తప్పకుండా తింటారు. కొన్ని రాష్ట్రాల్లో అయితే అసలు ముక్కలేనిదే ముద్ద దిగని పరిస్థితి కూడా ఉందని సర్వే పేర్కొన్నది. ఆ వివరాలేంటో చూద్దాం. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే సర్వే ప్రకారం.. మాంసాహారం ఎక్కువగా తినే ప్రజలు అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో నాగాలాండ్ మొదటి స్థానంలో ఉంది. కాగా ఇక్కడ 99.8% మంది నాన్ వెజ్‌టేరియన్సే. ఇక రెండవ స్థానంలో బెంగాల్ (99,3%), మూడవ స్థానంలో కేరళ (99.1%) నిలిచాయి. అలాగే రుచికరమైన నాన్ వెజ్ వంటకాల్లోనూ ఈ మూడు రాష్ట్రాలు ముందుంటున్నాయి. ముఖ్యంగా ఈ రాష్ట్రాల ప్రజలు చేపలు, చికెన్ లేకుండా అస్సలు ఉండలేరట. తెలుతు రాష్ట్రాల విషయానికి వస్తే నాన్ వెజ్ ఎక్కువగా తినే రాష్ట్రాల జాబితాలో ఏపీ, తెలంగాణ 4వ స్థానంలో ఉండగా, ఇక్కడ 98.25% మంది మాంసాహారులే. తెలంగాణలో పురుషులు 98.8%, మహిళలు 98.6% మంది మాంసాహారులుగా ఉంటున్నారు. అంటే ఇక్కడ వెజ్ టేరియన్స్ రాష్ట్ర జనాభా మొత్తంలో కేవలం 2% శాతం మాత్రమే ఉంటున్నారు. మిగతా వారంతా మాంసాహారులే. ఇతర రాష్ట్రాల విషయానికి వస్తే తమిళనాడు (97.65%)6వ స్థానంలో, ఒడిశా ( 97.35%)7వ స్థానంలో ఉన్నాయి. ఆ తర్వాత స్థానంలో పంజాబ్, వరుస క్రమంలో ఇతర రాష్ట్రాలు ఉన్నాయి. కాగా పంజాబ్‌లో గుడ్లు, చికెన్ తినేవారి సంఖ్య చాలా తక్కువగా ఉందట. వీరు ప్రొటీన్ కోసం ఎక్కువగా పాలు తాగుతారు. ఆహారం కోసం చేసే ఖర్చులో మూడో వంతు కేవలం పాలకోసమే కేటాయిస్తారు.

# పుష్ప ఇప్పుడు పొలిటికల్ ఫైర్...

హైదరాబాద్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: తెలంగాణ రాజకీయంలో కొత్త పరిణామాలు కనిపిస్తున్నాయ్. పుష్ప రచ్చతో ఇది వైల్డ్‌ఫైర్ కాదు.. పొలిటికల్ ఫైర్ అనిపిస్తోంది. పుష్ప-2 బెనిఫిట్ షో చూసేందుకు ఫ్యామిలీతో కలిసి హీరో బన్నీ.. హైదరాబాద్ సంధ్య థియేటర్‌కు వెళ్లగా.. ఆ సమయంలో తొక్కిసలాట జరిగింది.ఈ ఘటనలోరాజకీయ యుద్ధం దిశగా మలుపు రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నాడు. తొక్కిసలాట ఘటనను సీరియస్‌గా తీసుకున్న రేవంత్ సర్కార్.. రేవతి మరణానికి కారణమంటూ హీరో అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేయడం.. ఆ తర్వాత ఆయనను అరెస్ట్ చేయడం చకచకా జరిగిపోయాయ్. కట్ చేస్తే.. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ వ్యాఖ్యలతో వివాదం మరింత రాజుకుంది. రాజకీయ యుద్ధం దిశగా మలుపు తిరిగింది.తొక్కిసలాట ఘటనను అసెంబ్లీలో ప్రస్తావించిన రేవంత్.. హీరో బన్నీతో పాటు.. సినిమా ఇండస్ట్రీ తీరును తప్పుబట్టారు. ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ల ధరల పెంపు ఉండబోవని క్లియర్‌గా చెప్పేశారు. ఐతే ఆ తర్వాత బన్నీ ప్రెస్‌మీట్ పెట్టి మరీ.. తొక్కిసలాట రోజు పరిస్థితులను వివరించే ప్రయత్నం చేయగా.. సీన్ మరింత వైల్డ్‌గా మారింది. బన్నీ తీరుపై కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తుండగా.. ఓయూ విద్యార్థి నేతలు అతని ఇంటిపై దాడులకు దిగారు. తొక్కిసలాట ఘటన.. ఆ తర్వాత పరిణామాలు.. కాంగ్రెస్ ఘాటు విమర్శలతో.. పరిస్థితి హాట్‌హాట్‌గా మారింది. ఐతే రేవంత్ సర్కార్‌కు కౌంటర్‌గా బీజేపీ రంగంలోకి దిగడంతో.. సీన్ పొలిటికల్ కోర్టులోకి చేరింది. అల్లు అర్జున్ అరెస్ట్ ఘటనపై.. కాంగ్రెస్ నాయకత్వంపై మొదటి నుంచి బీజేపీ విమర్శలు ఎక్కుపెడుతోంది. అసెంబ్లీ ఎపిసోడ్ తర్వాత బీజేపీ నేతలు ఒక్కొక్కరుగా సీఎం రేవంత్‌ను టార్గెట్ చేయడం మొదలుపెట్టారు.ప్రభుత్వం కావాలనే సినీ ఇండస్ట్రీని ఇబ్బందులకు గురి చేస్తోందని.. కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణలు గుప్పించారు. సంధ్య థియేటర్ ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.. అల్లు అర్జున్‌పై సీఎం రేవంత్ వ్యక్తిగతంగా కక్షసాధింపు ధోరణిలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పాలమూరు ఎంపీ డీకే అరుణ కూడా.. సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు ఎక్కుపెట్టారు.మనసులో ఏదో పెట్టుకొని? మరేదో విధంగా రేవంత్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బన్నీ నివాసంపై దాడులకు దిగడంతో.. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేకుండా పోయాయని విమర్శించారు. సినీ పరిశ్రమను ఇబ్బందులకు గురి చేయడం కరెక్ట్ కాదంటూ మరో ఎంపీ లక్ష్మణ్.. కాంగ్రెస్ సర్కార్ మీద విమర్శలు గుప్పించారు.సినిమా ఇండస్ట్రీకి బీజేపీ నేతలు మద్దతుగా నిలుస్తుండడంతో.. కాంగ్రెస్ పొలిటికల్ ఎటాక్ స్టార్ట్ చేసింది. తమ ప్రభుత్వం పేదలు, సామాన్యుల పక్షాన నిలుస్తుంటే.. బీజేపీ మాత్రం సినీ ఇండస్ట్రీ వైపు నిలవడం ఏంటని ప్రశ్నిస్తోంది. తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తూ.. వత్తాసు పలుకుతోందంటూ హస్తం పార్టీ నేతలు ఘాటు విమర్శలు గుప్పిస్తున్నారు.దీంతో తెలం గాణ రాజకీయాల్లో కొత్త చాప్టర్ స్టార్ట్ అయినట్లు కనిపిస్తోంది. ఓ వైపు రాజకీయంగా యుద్ధంసాగుతుంటే.. మరోవైపు ఇండస్ట్రీని మరో టెన్షన్ వెంటాడుతోంది. ఇకపై బెనిఫిట్ షోలతో పాటు.. టికెట్ ధరల పెంపు ఉండబోదని సీఎం రేవంత్‌స్పష్టం చేయడంతో? సినిమా పరిశ్రమ పెద్దలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అసలే రాబోయేది సంక్రాంతి సీజన్.పెద్దహీరోల సినిమాలు క్యూలో ఉన్నాయ్. ఇలాంటి సమయంలో టికెట్ ధరల పెంపు లేకపోతే.. రెవెన్యూ మీద భారీగా ప్రభావం పడే చాన్స్ ఉంటుంది. దీంతో ప్రభుత్వ పెద్దలను కూల్ చేసేందుకు.. ఇష్యూను సెటిల్ చేసేందుకు.. ఔఆంలో భాగస్వామి అయిన పవన్‌ను కలిసేందుకు.. ఇండస్ట్రీ ప్రముఖులు ప్రయత్నాలు చేస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. ఏపీ డిప్యూటీ సీఎం పవన్.. సినీరంగానికి చెందిన వ్యక్తి కావడంతో.. ఆయనతో సంప్రదింపులు జరపాలని కూడా భావిస్తున్నారట.సంధ్య థియేటర్ ఘటన, సినీ ఇండస్ట్రీ వ్యవహారం? రోజురోజుకు రాజకీయ రంగు పులుముకుం టోంది. ఇప్పటికే తెలంగాణలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీలా మారింది. ఇక నెక్స్ట్ సినీ పెద్దలు జనసేన అధినేతను కలుస్తుండటంతో.. ఈ వ్యవహారం ఇండియా కూటమి వర్సెస్ ఎన్డీయే కూటమి అన్న చందంగా మారుతుందా అనే చర్చ మొదలైంది.

# పంచాయితీ ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన



కరీంనగర్, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: తెలంగాణ లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు సంబంధించి కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లల నిబంధనను కొనసాగించాలని నిర్ణయించింది. దీంతో చాలామందికి నిరాశే ఎదురైంది. ఈ నిబంధనను తొలగిస్తారని చాలామంది ఆశించారు. కానీ.. కొనసాగించాలని కేబినెట్ నిర్ణయించిందితెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు అనర్హులనే నిబంధన కొనసాగనుంది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను తెలంగాణ కేబినెట్ తిరస్కరించింది. పాత నిబంధననే కొనసాగించాలని పంచాయతీరాజ్ శాఖను ఆదేశించింది. గురువారం శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులో దీనికి సవరణ చేయలేదు.కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని చట్టం చేశారు. అయితే.. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన ఉన్నందున.. ఆ నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు కోరారు. దీనిపై కొందరు మంత్రులు కూడా హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ.. చట్టసవరణ ప్రతిపాదనల్లో ఈ అంశాన్ని చేర్చింది. కేబినెట్ ఆమోదానికి పంపింది. కానీ.. దీన్ని మంత్రిమండలి ఆమోదించలేదు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటుపై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో.. ఈ ప్రతిపాదనను నిరాకరించినట్లు చర్చ జరుగుతోంది.గత ఎన్నికల సమయంలో ఈ నిబంధనను తొలగిస్తారని అంతా భావించారు. ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు ఎన్నికలకు రెడీ అయ్యారు. కానీ అప్పుడు కూడా నిబంధనను మార్చలేదు. మళ్లీ ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ చర్చ జరిగింది. మంత్రులు కూడా హామీ ఇవ్వడంతో.. నిబంధనను తొలగిస్తారని ఆశించారు. కానీ.. ఇప్పుడు కూడా నిరాశే ఎదురైంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ అడ్డంకిగా మారిన నిబంధనపై ఏపీ అసెంబ్లీ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరికంటే ఎక్కువ మంది సంతానం ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు ఇకపై అనర్హులుగా ప్రకటించే నిబంధనను.. ఆంధ్రప్రదేశ్ శాసనసభ రద్దు చేసింది. ఈ మేరకు చట్ట సవరణ బిల్లును ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా అమోదించింది.దాదాపు 30 ఏళ్ల తర్వాత ఈ నిబంధనను ఏపీలో తొలగించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు గణనీయంగా తగ్గిపోవడంతో పాటు వృద్ధుల సంఖ్య పెరగడం, ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోవడం వంటి అంశాలను పరిశీలించి ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో సంతానోత్పత్తి సామర్థ్యం రేటు 2001లో 2.6శాతం ఉంటే 2024నాటికి అది 1.5శాతం మాత్రమే ఉంది.

# నేటి నుండి తెలుగు రాష్ట్రాల్లో స్కూళ్లకు సెలవులు

అమరావతి, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: తెలుగు రాష్ట్రాల్లోని స్కూల్ విద్యార్థులకు నేటి నుంచి క్రిస్మస్ సెలవులు ప్రారంభం కానున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో క్రిస్మస్ సందర్భంగా .. సెలవులు ఇస్తూ ఇప్పటికే రెండు రాష్ట్రాల విద్యాశాఖలు ప్రకటనలు జారీ చేశాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు జిల్లాల్లో మంగళవారం నుంచే స్కూళ్లకు సెలవు ఇచ్చారు. క్రిస్మస్ ఈవ్ సందర్భంగా ఆప్షనల్ హాలిడే ఇస్తూ డీఈవోలు ఉత్తర్వులు జారీ చేశారు. మిగతా స్కూళ్లలో రేపు, ఎల్లుండి పబ్లిక్ హాలిడేలుగా ప్రకటించారు. దీంతో డిసెంబర్ 25, 26 తేదీల్లో పబ్లిక్ హాలీడేస్‌గా ప్రకటించారు. డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగ కాగా.. డిసెంబర్ 26న బాక్సింగ్ డే కావడంతో ఈ రెండు రోజులు స్కూళ్లు, కాలేజీలతోపాటు బ్యాంకులు ప్రభుత్వ ఆఫీసులకు సెలవులు ఇచ్చారు. ఏపీలో రేపు పబ్లిక్ హాలీడే ఉండగా 26న ఆప్షనల్ హాలిడేగా ప్రభుత్వం ప్రకటించింది. తిరిగి డిసెంబర్ 27వ తేదీన బడులు, కాలేజీలు పున: ప్రారంభంకానున్నాయి. క్రిస్మస్ సెలవుల తర్వాత జనవరి నెలలో మళ్లీ వరుసగా సెలవులు వస్తున్నాయి. ఈనెలలో మొత్తం 31రోజులు ఉండగా.. అందులో 9 రోజులు సెలవులు వస్తున్నాయి. పాఠశాలలు, కాలేజీలకు ఈ 9 రోజులు సెలవులు ఉండనున్నాయి.




జనవరి 2025లో కేవలం 22 రోజులు మాత్రమే పాఠశాలలు, కాలేజీలు తెరచి ఉంటాయి. జనవరి 5, 12, 19, 26 తేదీల్లో ఆదివారం సెలవులు ఉన్నాయి. ఇక జనవరి నెల సంక్రాంతి పండగ సందర్భంగా సంక్రాంతి సెలవులు కూడా రానున్నాయి. ఆదివారం (జనవరి 12) నుంచి కనుమ వరకు స్కూళ్లకు సెలవులు రానున్నాయి.

# చొప్పదండి ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో తత్కాల్ స్పెషల్ అడ్మిసన్స్ డ్రైవ్

## -కో ఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్

చొప్పదండి, యదార్థవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని ఎక్స్ లెంట్ హై స్కూల్ లో ఓపెన్ టెన్త్,ఓపెన్ ఇంటర్ అడ్మిషన్స్ జరుగుచున్నాయని కో ఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పదవ తరగతి, ఇంటర్ చదవలేకపోయామని బాధపడుతున్న వారికీ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశల కోసం 30-12-2024 వరకు జరుగుచున్నాయని తెలిపారు. ఈ సర్టిఫికెట్ పై చదువులకు, ప్రమోషన్స్ కి అర్హులు. చదువుకునే వారికీ సువర్ణ అవకాశం కల్పించబడిందని తెలిపారు. పదవతరగతికి 1.ఫోటో, ఆధార్ కార్డు, టీసి ఒరిజినల్, క్యాస్ట్, సెల్ నంబర్, 2.ఇంటర్ కి ఫోటో, ఆధార్, పదవ తరగతి మెమో, క్యాస్ట్, సెల్ నెంబర్ కావాలని తెలిపారు.పూర్తి సమాచారం కోసం



ఎక్స్ లెంట్ హై స్కూల్ 9848947288 ,9652608597 నంబర్ లను సంప్రదించాలని కోరారు.

# ఇంటి పన్ను బకాయి ఉందా...?

# అయితే 'నో' సర్వే..!

- ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అధికారులు వింతపోకడలు.!
- కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కోరుతున్న బాధితులు




మణుగూరు, యదార్ధవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మణుగూరు మున్సిపాలిటీ అధికారులు అబాసుపాలు చేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాల నమోదు సర్వే పారదర్శకంగా చేయాలని ఉన్నతాధికారులు సూచిస్తున్న మున్సిపాలిటీలో మాత్రం సర్వే చేస్తున్న అధికారులు అందుకు భిన్నంగా చేస్తున్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో సర్వే చేస్తున్న అధికారులు ఇంటింటికి తిరుగుతూ ఇంటి పన్ను బకాయి ఉందా.? ఉంటే సర్వే మీకు చేయడం లేదు, ఇంటి పన్ను కట్టిన తర్వాతనే మీకు సర్వే చేస్తామని కరాకండిగా చెప్పడంతో లబ్ధిదారులు నిరాశ చెందుతున్నారు. గూడు లేక అద్దె ఇంట్లో వేలకు వేలు అద్దెలు చెల్లించుకుంటూ జీవనం సాగిస్తున్నామని వాపోతున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో నైనా గూడు కట్టుకునేందుకు అవకాశం వస్తుందని ఎన్నో ఏండ్లుగా ఆశతో ఎదురు చూస్తున్నామని, యజమాని ఇంటి పన్ను కట్టకపోతే అద్దె కు ఉండే వారికైనా సర్వే చేయమంటే నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు నియంత పోకడలకు లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటి పన్ను కడితేనే సర్వే చేస్తాం.! : మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కోసం వెళ్ళే అధికారులు ఇంటింటికి వెళ్ళి ఇంటి పన్ను బకాయి పెండింగ్ ఉందా.? అని అరా తీస్తూ సర్వే చేస్తున్నారు. ఇంటి పన్ను కట్టక పోతే సర్వే చేసేది లేదంటూ తేల్చి చెప్పేస్తూ వెనుతిరిగి పోతున్నారు. కొంతమంది దగ్గర ఇంటి పన్ను ముక్కుపిండి మరి వసూళ్లు చేస్తున్నారు. ఇంటి పన్ను చెల్లించిన తర్వాత బిల్లు చూపిస్తే సర్వే చేస్తామని లబ్ధిదారులకు చెపుతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇంటి పన్ను వసూళ్లు చేస్తూ సర్వే చేస్తున్నామని తెలుపుతున్నారు. ఏమైనా ఉంటే మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుకోవాలని చూస్తుండడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా అధికారుల ఆదేశాలను మున్సిపాలిటీ అధికారులు భేఖాతార్ చేస్తూ ఇంటి పన్ను బకాయిలు ముక్కుపిండి చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



కమాన్‌పూర్, యదార్ధవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: మహిళలు ఆపద సమయంలో షీ టీం ఫోన్ చేసి సద్వినియోగం చేసుకోవాలని షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ మల్లన్న మహిళా కానిస్టేబుల్ స్నేహలతలు అన్నారు. మంగళవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో రామగిరి, సెంటినరీ కాలనీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మరియు ,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# కామన్ సర్వీస్ సెంటర్ వాహన సేవలను పకడ్బందీగా అందించాలి

## అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం:(యదార్ధవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: కామన్ సర్వీస్ సెంటర్ వాహన సేవలను పకడ్బందీగా అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, ఖమ్మం జిల్లాకు కేటాయించిన సి.ఎస్.సి. వాహనాన్ని ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు, వైద్య, విద్య, ఉపాధి, ఈ మొబిలిటీ, గ్రామీణ ఈ స్టోర్, న్యాయ సేవలు, పర్యాటక, వ్యవసాయ సహకారం, ఇతర రంగాలకు సంబంధించిన సేవలు వంటివి ప్రజలకు నేరుగా ఉచితంగా అందించేందుకు వీలు పడుతుందని అన్నారు. దేశంలో ఇప్పటి వరకు స్థానిక పారిశ్రామిక వేత్తలచే 5.5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లు పనిచేస్తున్నాయని, వీటి ద్వారా స్థానికంగా ఉపాధి అందడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ- సేవలు అందుతున్నాయని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా అందాలనే ప్రధానమంత్రి ఆశయాన్ని సి.ఎస్.సి. నిజం చేస్తుందని అన్నారు. డిజిటల్ ఇండియా కామన్ సర్వీస్ సెంటర్ ప్రాజెక్టును దేశవ్యాప్తంగా 10 జిల్లాలలోనీ 4740 గ్రామ పంచాయతీల్లో మెరుగైన సేవలు, మౌళిక సదుపాయాలు ఈ గవర్నమెంట్ సర్వీస్ ఇండియా లిమిటెడ్ ద్వారా అమలు చేయడానికి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లాను దీనికి ఎంపిక చేశారని, ఈ పథకం క్రింద కామన్ సర్వీస్ సెంటర్ ఈ గవర్నెన్స్ లిమిటెడ్ ద్వారా జిపిఎస్ ఉన్న వాహనం ద్వారా ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు చేయడం, కార్యక్రమాల కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ప్రాజెక్టు జిల్లా కో ఆర్డినేటర్ షేక్ ఫయాజ్, ఈ.డి.ఎం. దుర్గా ప్రసాద్, జిల్లా మేనేజర్ పి. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో మంత్రి సీతక్క సుడిగాలి పర్యటన

## పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క





ములుగు, యదార్ధవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: ములుగు జిల్లాలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మంగళవారం సుడిగాలి పర్యటన చేపట్టారు.ఎటునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలోని చౌక్ రేంజ్ లో 30 లక్షల నిధులతో నిర్మించిన డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ క్వార్టర్ను మంత్రి సీతక్క ప్రారంభించి కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు.అదేవిధంగా కన్నాయిగూడెం మండలంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి కొత్తూరు వరకు 120 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.కన్నాయిగూడెం, ఏటూరు నాగారం మండలాలలో 72 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ములుగు జిల్లా పర్యాటకంగా ఇప్పటికే అభివృద్ధి పదంలో విరజిల్లుతుందని నూతనంగా ఏర్పాటు చేసిన లక్నవరం థర్డ్ ఐలాండ్ కూడా పర్యాటలోని ఆకర్షిస్తుందని ఆమె అన్నారు.ఎటునాగారం పస్రా గ్రామాల మధ్య త్వరలోనే కోటి రూపాయల నిధులతో బ్లాక్ బెర్రీ టూరిజం స్పాట్ ను కూడా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు ముమ్మరం చేశారని అన్నారు. ఎన్నో ఔషధ మూలికలు కలిగిన అటవీ ప్రాంతంలో ఇలాంటి బ్లాక్ బెర్రీ టూరిజం స్పాట్ పర్యాటకంగానే కాకుండా ప్రజలకు ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఆయుష్షును సైతం పెంచే విధంగా ఈ బ్లాక్ బెర్రీ టూరిజం స్పాట్ ముస్తాబ్ అవుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్ మహేందర్ జీ, ఆర్డివో వెంకటేష్, కన్నాయిగూడెము ఎమ్మార్వో వేణుగోపాల్, ఏటూరునాగారం ఎమ్మార్వో జగదీశ్, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి

- రామగుండంను రూడాగా చేస్తాం
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్
- ఖనిలో ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గోదావరిఖని, యదార్ధవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: సింగరేణి కార్మికులు దేశానికి వెలుగులు పంచుతున్నారని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. సోమవారం గోదావరిఖని స్టేడియం మైదానంలో సింగరేణి 136వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏరియా జీఎం లలిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏసీపీ మడత రమేష్ తో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూగర్భ గనిలో దిగి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పనిచేస్తున్న గని కార్మికులకు వందనాలు తెలిపారు. రామగుండంను వృధాగా చేస్తామని అదేవిధంగా మంథని రెవెన్యూ డివిజన్ గా కూడా చేయడానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణికి పునర్ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తోందన్నారు. రామగుండంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్, 500 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నామన్నారు. రామగుండం నగరంలో కమర్షియల్ కాంప్లెక్స్ ను నిర్మిస్తామన్నారు. రామగుండం ను మెడికల్ హాబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నమన్నారు. రామగుండం అభివృద్ధికి ప్రధాన బాధ్యత సింగరేణి తీసుకోవాలని సూచించారు. రూ.300 కోట్లతో టెండర్లు రోడ్లు డ్రైనేజీ లు నిర్మిస్తున్నామన్నారు. నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు చేస్తున్నామన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఆర్జీ వన్ ఏరియాలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక స్టేడియం గ్రౌండ్ వేదికగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏరియా జీఎం లలిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, కే.స్వామి, ఆరెల్లిపోషం, అధికారుల సంఘం నాయకులు పొనగంటి శ్రీనివాస్, డీజీఎమ్ పర్సనల్ కిరణ్ బాబులతో కలిసి గాలిలోకి బెలూన్ లను వదిలి వేడుకలను ప్రారంభించారు. తదనంతరం స్టేడియం గ్రౌండ్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రారంభించిన జీఎం,ప్రతి స్టాల్ ను పరిశీలించారు. కాగా ఖనికి చెందిన ప్రముఖ కళాకారుడు అరెల్లి కుమారస్వామి ప్రత్యేక మెటీరియల్ తో తయారుచేసిన సింగరేణి కార్మికుని విగ్రహం, వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ అందరికి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి చరిత్రను, ప్రస్తుత పరిస్థితులను వివరించారు. సంస్థ పురోభివృద్ధికి సింగరేణియులందరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సింగరేణి అధికారుల సంఘం నాయకులు పొనగంటి శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లా గౌడ్ మాట్లాడుతూ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమిష్టి కృషితో సంస్థ ప్రగతికి పాటుపడాలని సింగరేణియులకు పిలుపునిచ్చారు. అంతకుముందు జీఎం కార్యాలయం ఆవరణలో కూడా లలిత్ కుమార్ సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జీఎం కార్యాలయం నుండి సింగరేణి స్టేడియం వరకు బైక్ ర్యాలీ నిర్వహించగా, ప్రముఖ మెజీషియన్ మ్యాజిక్ హరి కళ్ళకు గంతలు కట్టుకొని బైక్ నడపడం అందరిని విశేషంగా ఆకట్టుకుంది.

# ఆపిల్ కిడ్స్ స్కూల్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు..!



గోదావరిఖని, యదార్ధవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: గోదావరిఖని కళ్యాణ్ నగర్ లోని ఆపిల్ కిడ్స్ స్కూల్ లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్, రామగుండం లయన్స్ క్లబ్ మ గువ అధ్యక్షురాలు గాలి సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్రిస్మస్ కేకును విద్యార్థులచే కట్ చేసి సీట్లు పంచారు. అనంతరం పాస్టర్ తిమోతి పాల్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అతిధులు మాట్లాడుతూ, ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు జననం క్రిస్మస్ రోజున పండుగలా జరుపు కుంటారని చిన్నారి విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. ఇంకా ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అరుణ, ఉపాధ్యాయుని లు, విద్యార్థులు, పేరేంట్స్ పాల్గొన్నారు.

# అమెరికాలో అనుమానాస్పద స్థితిలో కమలాపూర్ విద్యార్థి మృతి



హుజురాబాద్, యదార్ధవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన బండి రాజయ్య కుమారుడు బండి వంశీ గత సంవత్సరం ఉన్నత చదువుల కోసం అమెరికాలో ఎమ్మెస్ చదివేందుకు వెళ్ళాడు.కాంకోర్డియా సెయింట్పాల్వి విశ్వవిద్యాలయం మాగ్నోలియా ట్రైల్ ఈడెన్ ప్రేరీ, ఆప్ట్ 206, మిన్నెసోటా లో ఉంటున్నాడు.అమెరికా వెళ్ళిన వంశీ శనివారం రోజున రాత్రి తాను ఉంటున్న అపార్ట్మెంట్ కింద సెల్లార్లో కారు లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఇట్టి విషయం ఆదివారం వారితల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జివొడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి కుటుంబ సభ్యులను పరమర్శి%శీ%చారు.ప్రభుత్వపరంగా తొందరగా మృతదేహం రప్పించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని కుటుంబానికి భరోసా కల్పించారు.

# బంగారు పతకం సాధించిన విద్యార్థిని




నర్సంపేట, యదార్ధవాది ప్రాతినిధి, డిసెంబర్ 24: నర్సంపేట కాకతీయ గ్రాడ్యుయేట్ జూనియర్ కళాశాలలో ఎంపీసి మొదటి సంవత్సరం చదువుతున్న కే.సాయినికిత అనే విద్యార్థిని,కరాటే, కుంగుఫులో జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించి నందుకు కళాశాల యాజమాన్యం విద్యార్థిని సన్మానిచ్చి అభినందించారు. ఈ సందర్భం గా కళాశాల డైరెక్టర్ గోగుల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి నికిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగినటువంటి జాతీయ స్థాయిలో జరిగిన కుంగ్ఫు, కరాటే పోటీలో బంగారు పతకం సాధించడంతో పాటు, ఢిల్లీలో జరిగినటువంటి 68వ జాతీయ స్థాయి యస్ జి ఎఫ్ వుష్ క్రీడా విభాగంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు.ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రిడల్లో నైపుణ్యత సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రంలో ప్రిన్సిపాల్ విరమల్లా మాధవరెడ్డి ఏ ఓ వీరారెడ్డితో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.



ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న టీమిండియా డిసెంబర్ 26 నుంచి నాలుగో టెస్టు మ్యాచ్ ఆడనుంది. ఈ బాక్సింగ్ డే టెస్టు మ్యాచ్‌లో కన్నడిగు కేఎల్ రాహుల్ హ్యాట్రిక్ సెంచరీ పూర్తి చేసే అవకాశం ఉంది. నిజానికి, ఇప్పటివరకు ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా అత్యంత ప్రభావవంతమైన, విజయవంతమైన బ్యాట్స్‌మెన్‌లలో కేఎల్ రాహుల్ ఒకడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియన్ స్టార్ ట్రావిస్ హెడ్ తర్వాత ఏ బ్యాట్స్‌మెన్ అయినా నిలకడగా రాణించాడంటే అది రాహుల్ మాత్రమే. సిరీస్ ప్రారంభానికి ముందు రాహుల్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవడంపై అందరూ ప్రశ్నలు లేవనెత్తారు. అయితే, ఇప్పుడు అందరూ అతనిని ప్రశంసిస్తున్నారు. రాహుల్ ఇప్పటివరకు కొన్ని బలమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. కానీ, అతని బ్యాట్ నుంచి ఒక్క సెంచరీ కూడా రాలేదు. అయితే, మెల్ బోర్న్ వేదికగా జరగనున్న నాలుగో టెస్టులో రాహుల్ హ్యాట్రిక్ సెంచరీలు పూర్తి చేసే అవకాశం ఉంది. బోర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్‌లో ఇప్పటికే రెండు బలమైన అర్ధసెంచరీలు సాధించిన రాహుల్ నుంచి ఇప్పుడు భారీ ఇన్నింగ్స్ ఆశిస్తున్నారు. బహుశా ఈ నిరీక్షణ మెల్‌బోర్న్‌లోనే ముగుస్తుంది. నిజానికి, రాహుల్ గత రెండు వరుస బాక్సింగ్ డే టెస్టుల్లో సెంచరీ సాధించగా, ఇప్పుడు మూడో టెస్టులో సెంచరీ పూర్తి చేస్తే రాహుల్ హ్యాట్రిక్ సెంచరీలు పూర్తి చేస్తాడు. గతంలో దక్షిణాఫ్రికాలో జరిగిన 2 బాక్సింగ్ డే టెస్టుల్లో రాహుల్ రెండు సెంచరీలు సాధించాడు. 2021లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో 123 పరుగుల ఇన్నింగ్స్ ఆడిన రాహుల్.. ఆ తర్వాత గతేడాది 2023లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో 101 పరుగులు చేశాడు. ఈ రెండు టెస్టుల్లోనూ టీమిండియా అత్యధిక స్కోరు చేసిన ఆటగాడిగా నిలిచాడు. యాదృచ్ఛికంగా, రెండు మ్యాచ్‌లు సెంచూరియన్‌లోనే జరిగాయి. ఇప్పుడు మెల్‌బోర్న్‌లో రాహుల్ ఈ విజయాన్ని పునరావృతం చేస్తే హ్యాట్రిక్ సెంచరీ రికార్డును లిఖించనున్నాడు. ఆశ్చర్యకరంగా, రాహుల్ టెస్టు కెరీర్ ఇదే బాక్సింగ్ డే టెస్టుతో ప్రారంభం కావడం ఇక్కడ గమనార్హం. అతను డిసెంబర్ 2014లో బాక్సింగ్ డే నాడు తన టెస్టు అరంగేట్రం చేశాడు. అయితే, ఆ మ్యాచ్ మెల్‌బోర్న్‌లో మాత్రమే జరిగింది. ఇందులో రాహుల్ మొదటి ఇన్నింగ్స్‌లో 3 పరుగులు, 2వ ఇన్నింగ్స్‌లో 1 పరుగు మాత్రమే చేశాడు.

# నా సృజనాత్మకతకు భవిష్యత్తు లేదు

## అందుకే రిటైర్మెంట్ ప్రకటించా

## టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్



తనలోని సృజనాత్మకతకు భవిష్యత్తు లేదనిపించడంతోనే రిటైర్మెంట్ ప్రకటించానని టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం టీమిండియాతో కలిసి ఆసీస్ పర్యటనకు వెళ్లిన అశ్విన్.. గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్ట్ అనంతరం ఆకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించాడు. దాంతో అందరూ అవాక్కయ్యారు. ఇంత త్వరగా.. సిరీస్ మధ్యలో అశ్విన్ ఎందుకు రిటైర్మెంట్ తీసుకున్నాడని తర్జన భర్జనలు పడ్డారు. ఏదో అసంతృప్తితోనే తప్పుకున్నాడని కూడా సందేహాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే అశ్వినే స్వయంగా తన రిటైర్మెంట్ గల కారణాన్ని వెల్లడించాడు. ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ.. తన రిటైర్మెంట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నేను ఏ విషయాన్నైనా పెద్దగా సాగతీయను. జీవితంలో ఏ రోజు కూడా అభద్రతా భావానికి గురి కాలేదు. ఈ రోజు నాకు దక్కింది. రేపు కూడా నా వద్దే ఉంటుందని ఏ మాత్రం నమ్మను. ఈ ఆలోచన విధానమే నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది. నేను చాలా పెద్దగా ఆలోచిస్తాను. నా గురించి జనాలు సంబరాలు చేసుకుంటున్నారంటే అస్సలు నమ్మను. నా కంటే ఆటే గొప్పదని భావిస్తాను. నా రిటైర్మెంట్‌పై నేను చాలా సార్లు ఆలోచించాను. ఏ రోజైనా నిద్ర లేవగానే నాలోని సృజనాత్మకతకు భవిష్యత్తు లేదనుకుంటే అదే రోజు నేను ఆటను వదిలేస్తాను. హఠాత్తుగా ఎందుకో నాకు ఆ రోజు అలాగే అనిపించింది. అందుకే వదిలేశాను. ఆట కోసం నా సర్వస్వం ఇచ్చాను. గత కొన్నేళ్లుగా విభిన్నమైన నైపుణ్యాలు, ప్రతిభతో చాలా క్రికెట్ ఆడాను. నా ఆట గురించి ఇతరులకు చెప్పగలగడం చాలా ప్రత్యేకమైంది. మనల్ని మనం అన్వేషించుకొంటేనే అది సాధ్యమవుతోంది. ఆట గురించి మాట్లాడే విస్తృతమైన పరిజ్ఞానాన్ని నాకు ఇచ్చింది. రిటైర్మెంట్ ప్రకటించినందుకు ఎలాంటి పశ్చాత్తాపం లేదు. ఎందుకంటే అది పూర్తిగా నా నిర్ణయం. క్రికెట్ నాకు చాలా ఇచ్చినందుకు సంతోషంగా ఉంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఇతర కెప్టెన్ల కన్నా ధోనీ సారథ్యం విభిన్నంగా ఉంటుందని చెప్పాడు.'ధోనీ ప్రాథమిక విషయాలను బాగా చేస్తాడు. కానీ, చాలా మంది కెప్టెన్లు వాటిని పెద్దగా పట్టించుకోరు. దాంతో మ్యాచ్ వారికి సమస్యగా మారిపోతుంది. ధోనీ బౌలర్ చేతికి బంతిని ఇస్తూనే అవసరమైన ఫీల్డింగ్ పేటుకోమని చెబుతాడు. అందుకు తగ్గట్లు బంతులు వేయమంటాడు. కొన్నిసార్లు బ్యాటర్లు.. బౌలర్ల లూజ్ డెలివరీలను బౌండరీ బాదినా ఏమనడు. బౌలింగ్ నుంచి తప్పించడు. కానీ నా బౌలింగ్‌లో ఎవరైనా కట్ లేడ్ డ్రైవ్ షాట్ ఆడితే మాత్రం ధోనీ కోప్పడుతాడు. బౌలింగ్ కూడా ఇవ్వడు. ఇలాంటి ప్రాథమిక విషయాల్లో ధోనీ కఠినంగా ఉంటాడు కాబట్టే ధోనీ సక్సె స్ అయ్యాడు.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

పాటు విశాఖపట్టణానికి చెందిన షబ్నమ్ అండర్ 19 ప్రపంచకప్‌కు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన మహిళల అండర్ 19 ఆసియా కప్ టోర్నీలో ఈ ముగ్గురు మెరుగైన ప్రదర్శన చేశారు. గొంగడి త్రిష హాఫ్ సెంచరీతో చెలరేగి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకుంది. అండర్ 19 ప్రపంచకప్ జట్టులోకి ఇద్దరు వికెట్ కీపర్లను తీసుకున్నారు. మరో ముగ్గురు ప్లేయర్లను స్టాండ్ బైగా ఎంపిక చేశారు. మలేసియాలోని కౌలాలంపూర్ వేదికగా జనవరి 18 నుంచి ఫిబ్రవరి 2 వరకు 19 స్థాయిలో ఇది రెండో మహిళా టీ20 ప్రపంచకప్ కాగా.. 2023లో జరిగిన అరంగేట్ర అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్ విజేతగా నిలిచింది. భారత జట్టు: నిక్కీ ప్రసాద్(కెప్టెన్), సానికా చల్కే(వైస్ కెప్టెన్), గొంగడి త్రిష, కమిలిని జి(వికెట్ కీపర్), భవికా అహిరె(వికెట్ కీపర్), ఈశ్వరి అవసరె, మిథిలా వినోద్, జోషితా వీజే, సోనమ్ యాదవ్, పర్ణికా సిసోదియా, కేసరి ధృతి. ఆయుషి, శుక్లా, అనందితా కిశోర్, షబ్నమ్, వైష్ణవి. స్టాండ్ బై ప్లేయర్లు, నందన, ఐరా, అనధి

# ఛాంపియన్స్ ట్రోఫీ-2025 షెడ్యూల్ విడుదల

## ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం

## కరాచీలో న్యూజిలాండ్ , పాకిస్తాన్‌ల మధ్య మొదటి మ్యాచ్

## మార్చి 9న జరగనున్న ఫైనల్ సమరం




క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. మినీ వరల్డ్ కప్ గా భావించే ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మంగళవారం (డిసెంబర్ 24) ప్రకటించింది. ఈ మేరకు ఐసీసీ తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ను రిలీజ్ చేసింది. నిజానికి ఈ టోర్నీ షెడ్యూల్ ఇప్పటికే విడుదలై ఉండాల్సింది. కానీ టోర్నీ నిర్వహణ విషయంలో భారత్, ఆతిథ్య పాకిస్థాన్ మధ్య నెలకొన్న గందరగోళం కారణంగా ఈ షెడ్యూల్ విడుదల కాలేదు. ఎట్టకేలకు ఈ రెండు దేశాల డిమాండ్లను పరిగణణలోకి తీసుకున్న ఐసీసీ మంగళవారం టోర్నీ అధికారిక షెడ్యూల్ ను రిలీజ్ చేసింది .ఈ టోర్నీలో ఫైనల్‌తో కలిపి మొత్తం 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. మొత్తం 8 జట్లు ఈ టోర్నీలో తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి. ఈ 8 జట్లను 4-4 ప్రకారం 2 గ్రూపులుగా విభజించారు. %×జజ% విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుండి ప్రారంభమవుతుంది. మొదటి మ్యాచ్ న్యూజిలాండ్, ఆతిథ్య పాకిస్తాన్ జట్ల మధ్య కరాచీ వేదికగా జరుగుతుంది. మార్చి 9న ఫైనల్ జరగనుంది. టీమ్ ఇండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఇక టోర్నీలో భాగంగా ఫిబ్రవరి 23న దుబాయ్ వేదికగా భారత్-పాకిస్థాన్‌ల మధ్య హైవోల్టేజీ మ్యాచ్ జరగనుంది. లీగ్ రౌండ్‌లో చివరి మ్యాచ్‌లో భారత్ మార్చి 2న న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఐసీసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం..ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఏలో పాకిస్థాన్, భారత్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, గ్రూప్ బీలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్థాన్, ఇంగ్లండ్ ఉన్నాయి. భారత జట్టు తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఒకవేళ రోహిత్ సేన ఫైనల్‌కు చేరితే అది కూడా లాహోర్‌లో కాకుండా దుబాయ్‌లో జరుగుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు రిజర్వ్ డేని నిర్ణయించారు. మార్చి 9న ఫైనల్ జరగకపోతే మార్చి 10న మ్యాచ్ జరగనుంది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ-ఫైనల్ కు రిజర్వ్ డే లేదు. అన్ని ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమవుతాయి.

# వ్యవసాయ మార్కెట్లో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు.

**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 24 :** తెలంగాణ నాఫెడ్, మార్కు ఫెడ్ వారి ఆధ్వర్యంలో పిఏసిఎస్ సూర్యాపేట సంఘం ద్వారా కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. మంగళవారం సూర్యాపేట పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వారు మాట్లాడారు రైతులు తేమ 12శాతం,ఇతర పదార్థములు 2 శాతం, దెబ్బ తగిలిన గింజలు 3 శాతం, రంగు పోయినవి కొద్దిగా దెబ్బతిన్న గింజలు 4శాతం, పక్వం కాని ముడుకోని పాము గింజలు 3శాతం, పురుగు సట్టిన గింజలు 1శాతం, ఇతర పంట గింజలు 3శాతం నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండాలని తెలిపారు. రైతులు తమ సరుకులను నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉండేలా చూసుకోవాలని సరుకును అమ్మడానికి తెచ్చే ముందు తాలు గింజలు,కల్తీ గింజలు పొట్టు ఇతర పదార్థాలు లేకుండా శుభ్రపరిస్తే సరుకు నాణ్యత పెరిగి ఆశించిన ధర రావడానికి అవకాశం ఉంటుందన్నారు.కావలసిన ధ్రువీకరణ పత్రాలు పట్టా పాస్ బుక్ జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఏఈవో ధ్రువీకరణ పత్రము కందులను కేంద్రమునకు తీసుకొని రావలసినదిగా నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి సూర్యాపేట మార్కెట్ కమిటీ ఖాసీం,మార్కెఫెడ్ వీరాస్వామి,దేవేందర్, సంఘ సీఈఓ జె. శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

# జట్టుకు మేలు చేసే నిర్ణయం తీసుకుంటాం

## నాలుగో టెస్ట్‌లో ఓపెనర్ ఎవరనేది సీక్రెట్

## టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ

ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్ బోర్న్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగే నాలుగో టెస్ట్‌లో టీమిండియా ఓపెనర్ ఎవరా? అనేది సీక్రెట్ అని కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. జట్టుకు మేలు చేసే నిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. తన గాయం చిన్నదని, ఫిట్‌గా ఉన్నానని స్పష్టం చేశాడు. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా.. రోహిత్ శర్మ మోకాలికి బంతి బలంగా తాకింది. దాంతో ఫిజయోతో చికిత్స పొంది విశ్రాంతి తీసుకున్నాడు. ఈ క్రమంలోనే నాలుగో టెస్ట్ రోహిత్ ఆడుతాడా? లేదా? అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. నాలుగో టెస్ట్ నేపథ్యంలో రోహిత్ శర్మ మంగళవారం మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా తన గాయానికి సంబంధించిన అప్‌డేట్ ఇచ్చాడు. తీవ్రమైన గాయం కాదని, తన మోకాలు బాగానే ఉందని చెప్పాడు. 'నా గాయం చిన్నదే. నేను ఫిట్‌గానే ఉన్నాను. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ గురించి ఆలోచించకండి. కొన్ని విషయాలు బయటపెట్టాలి. మరికొన్ని దాచిపెట్టాలి. జట్టుకు ఏది మంచిదో అదే చేస్తాం. టీమిండియా ఓపెనర్ ఎవరా? అనేది సీక్రెట్. విరాట్ కోహ్లి తన ఆఫ్ స్టంప్ బలహీనతను అధిగమించే ప్రయత్నం చేస్తున్నాడు. యశస్వి జైస్వాల్ సహజ శైలిలో ఆడుతాడు. అతనికి స్వేచ్ఛగా ఆడే అవకాశం ఇవ్వాలి. అతను మా అందరి కంటే తన బ్యాటింగ్‌ను బాగా అర్థం చేసుకుంటాడు.'అని రోహిత్ శర్మ తెలిపాడు. పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న శుభ్‌మన్ గిల్‌కు కూడా రోహిత్ అండగా నిలిచాడు.'అడిలైడ్ వేదికగా జరిగిన టెస్ట్‌లో శుభ్‌మన్ గిల్ రెండు ఇన్నింగ్స్‌ల్లో మెరుగైన ప్రదర్శన చేశాడు. కానీ భారీ స్కోర్లుగా మల్చలేకపోయాడు. మా కుర్రాళ్ల ఆశావహుల్లో గిల్ ఒకడు. ప్రతీసారి భారీ స్కోర్లు చేయడం అంత సులువైన పనికాదు. గిల్ నాణ్యమైన ఆటగాడు. అతను బ్యాటింగ్‌ను అర్థం చేసుకుంటాడు. భారత జట్టులోకి రాకముందు అతను చాలా పరుగులు చేశాడు.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.రిషభ్ పంత్ ఫామ్‌పై కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రోహిత్ శర్మ తెలిపాడు. 'ఇటీవల రిషభ్ పంత్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. రెండు మ్యాచ్‌ల్లో విఫలమైనంత మాత్రానా అతనిపై ఓ నిర్ణయానికి రావడం సరికాదు. ఏం చేయాలో అతనికి బాగా తెలుసు. భారత ఆటగాళ్లంతా ఒకే పడవలో ఉన్నాడు. వారు చేసే పనిని క్లిష్టతరం చేయాల్సిన అవసరం లేదు. జట్టు కోసం ఏం చేయాలో వారికి బాగా తెలుసు.'అని రోహిత్ బదులిచ్చాడు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ప్రధాన నిందితుడి అరెస్టు



పుష్ప-2 రిలీజ్ సందర్భంగా ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో హీరో అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు సోమవారం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో మంగళవారం ఉదయం 11 గంటలకు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో విచారణకు అల్లు అర్జున్ హాజరయ్యారు. దాదాపు రెండున్నర గంటలు సాగిన ఈ విచారణ ముగిసినట్లు తెలుస్తుంది. అలాగే విచారణ అనంతరం సంధ్య థియేటర్ ఘటనపై సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ ఘటనలో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ఆంటోనీని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తొక్కిసలాటకు ప్రధాన కారకుడైన ఆంటోనీ బౌన్సర్లకి ఆర్గనైజర్‌గా పనిచేస్తాడని సమాచారం.

## బాలకృష్ణతో సందడి చేసిన వెంకటేశ్




నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'. ఇప్పటికే మూడు సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి తదితరులు వచ్చి సందడి చేశారు. ఇప్పుడు తాజాగా ఈ షోకి వెంకీ మామ రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా.. వెంకటేశ్ 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'షోకి వచ్చి సందడి చేశాడు. వెంకటేశ్‌తో పాటు అన్న సురేష్ బాబు, దర్శకుడు అనిల్ రావిపూడి కూడా వచ్చి అల్లరి చేశారు. కాగా ఈ వీడియోను మీరు చూసేయండి.

## మోహన్‌బాబు దుబాయ్ వెళ్లింది నిజమేనా...?

మంచు ఫ్యామిలీల్లో వివాదాలు పోలీసు కేసులు, సమన్ల నేపథ్యంలో మోహన్ బాబు దుబాయ్ వెళ్లిపోయినట్లుగా సమాచారం. ముందస్తు బెయిల్‌కు హైకోర్టు నిరాకరించడం, కోర్టు ఇచ్చిన రిలీఫ్ మంగళవారంతో ముగియనున్న తరుణంలో ఆయన ముందు జాగ్రత్తగా దుబాయ్ వెళ్లినట్లుగా ఫిల్మ్‌నగర్‌లో టాక్ వినిపిస్తోంది. గతంలో హైకోర్టు పోలీసులు ఇచ్చిన నోటీసుపై 24వ తేదీ వరకూ స్టే ఇచ్చింది. ఈ అంశంపై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం లేదు. ఆయన ముందస్తు బెయిల్ తిరస్కరింతడంతో అరెస్టు నుంచి రక్షణ కల్పించే అవకాశాలు లేవు. మోహన్ బాబు ఇప్పటికే అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన తన వద్ద ఉన్న గన్‌లను పోలీసులకు సరెండర్ చేశారు. కానీ హత్యాయత్నం కేసు మాత్రం బలంగా నిలబడింది. పోలీసులు ఈ విషయంలో సీరియస్‌గా ఉన్నారు. కుటుంబ పరమైన సమస్యల్లో కేసులు నమోదు చేయడానికి పోలీసులు సిద్ధంగా లేరు. అందుకే ఇప్పటి వరకూ వారి కుటుంబ గొడవల విషయంలో ఎలాంటి ఫిర్యాదు వచ్చినా కేసు నమోదు చేయలేదు. కానీ మీడియా ప్రతినిధి పై దాడి కేసు మాత్రం ఆయనకు సమస్యగా మారింది. పోలీసులు ఎప్పుడు వచ్చి అరెస్ట్ చేస్తారోనని భయంతో అందుబాటులో లేరని తెలుస్తోంది. ఆయన దుబాయ్ వెళ్లారని.. సన్నిహితులు చెబుతున్నారు. దుబాయ్ వెళ్లి వచ్చారని, పోలీసులకు అందుబాటులో ఉంటారని ఆయన తరఫు లాయర్లు చెబుతున్నారు. అరెస్టు ముప్పు ఉంటే మాత్రం తదుపరి న్యాయపరమైన అవకాశాలను ఉపయోగించుకునే వరకూ ఆయన బయటకు వచ్చే అవకాశం లేదు. ఆయన ఆస్పత్రిలో బాధితుడిని పరామర్శించి మరో తప్పు చేశారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.



# సినిమా

## నెట్టింట ఇనయ సుల్తానా ఆమె ప్రియుడు ఫొటోలు వైరల్

### రొమాంటిక్ ఫొటోలు షేక్ చేసిన ఇనయ



తన తాజా ప్రియుడు గౌతమ్ కొప్పిశెట్టితో బరితెగిస్తూ ఇనయ సుల్తానా వదిలిన ఫొటోలు, వీడియోలు అప్పట్లో పెనుదుమారం రేపాయి. బీచ్‌లో.. బెడ్ రూం.. కిచెన్‌లో.. పబ్‌లో గబ్బులేపుతూ విచ్చలవిడిగా రొమాన్స్ చేసుకుంటూ వీళ్ల వదిలిన హాఫ్ న్యూడ్ ఫొటోలను చూసి బాబోయ్ ఇంత బరిస్తున్నారేంట్రా బాబూ.. వీళ్లు ఎక్కువ కాలం కలిసి ఉండే బాపతులా లేదు అని వీళ్ల సయ్యాటలపై చాలామంది సెటైర్లు వేశారు. అయితే నాలుగు నెలలు తిరిగేసరికి ఆ సెటైర్లే నిజం అయ్యాయి. తన ప్రియుడు గౌతమ్‌కి బ్రేకప్ చెప్పేసినట్టు ఉంది ఇనయా సుల్తానా. ఆమె ఈమెకి బ్రేకప్ చెప్పాడో.. లేదంటే ఈమే అతనికి బ్రేకప్ చెప్పిందో ఏమో కానీ.. తాను సింగిల్ అంటూ విరహవేదనతో రగిలిపోతున్న వరుస పోస్ట్‌లను షేర్ చేసింది ఇనయా సుల్తానా. అంతేకాదు.. తన ప్రియుడితో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నింటినీ డిలీట్ చేసి పారేసింది. అటు గౌతమ్ కూడా.. ఇనయాతో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నీ డిలీట్ చేసి పారేశాడు. నా లైఫ్, నా ఛాయిస్, నా ప్రాబ్లమ్స్, నా తప్పులు, నా పాఠాలు. మీరు నా గురించి మాట్లాడే ముందు మీ సొంత సమస్యలపై దృష్టిపెట్టండి. నా జీవితం గురించి చెప్పడానికి ఇది నీ కథ కాదు' అంటూ కొటేషన్లు రాస్తుంది ఇనయా. ఫైనల్‌గా బ్రేకప్ సింబల్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే.. ప్రియుడితో పెటాకులు అయ్యిందనే విషయాన్ని చెప్పకనే చెప్పింది. ప్రస్తుతం ఇనయా సుల్తానా.. ఇయర్ ఎండింగ్ కావడంతో ఫారిన్ ట్రిప్‌లో ఉన్నట్టు ఉంది. అక్కడ హొటల్స్ రూం నుంచి ఫొటోలు, వీడియోలు వదలుతుంది. సింగిల్ గర్ల్.. సింగిల్ గర్ల్ అని. దీంతో మేం ముందే ఊహించాం కదా.. ఇలాంటిదేదో జరుగుతుందని. మీ రెచ్చిపోవడాలు చూసిన తరువాత.. బుద్ధిన్నోడు ఎవడూ కూడా మీరు కలిసి ఉంటారని మాత్రం అనుకోరు. చివరికి అదే అయ్యింది. ఇంతకీ తమ్ముడు (గౌతమ్) కనిపించడం లేదు.. బ్రేకప్ చెప్పేశావా? చెప్పే ఉంటావ్‌లే' అంటూ నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇక ఇనయా, గౌతమ్‌లు ఆ మధ్య గోవా వెళ్లి.. బెడ్ రూంలో హాఫ్ న్యూడ్‌గా ఉండి.. రొమాన్స్ చేసుకుంటూ ఆ ఫొటోలను సోషల్ మీడియాలో వదిలారు. ఇవి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. కేవలం మీ బంధం బెడ్ రూం వరకేనా? పెళ్లి గట్రాలు ఏమైనా ఉన్నాయా? అని యాంకర్ శివ లాంటోడు ఓ ప్రశ్న వేయగా.. అప్పట్లోనే ఈ యవ్వారం కొన్నాళ్ల వరకే అనేట్టుగా సమాధానం ఇచ్చాడు ఇనయ ప్రియుడు గౌతమ్.పెళ్లా.. అబబ్బే.. అలాంటి ఉద్దేశం మాకు ఇప్పుడైతే లేదు. అయినా మేమిద్దరం చిన్నపిల్లలం. మా గోల్స్ అచీవ్ చేసిన తరువాత పెళ్లి చేసుకుంటేనే మాకు సంతృప్తి.. అప్పటి వరకూ మాకు ఇదే తృప్తి' అని అన్నాడు గౌతమ్. మా రిలేషన్ గురించి చాలామంది కామెంట్లు పెడుతున్నారు. వీళ్లు ఎంత కాలం కలిసి ఉంటారులే అని అంటున్నారు. వాటిని నేను కేర్ చేయను. అయినా మా రొమాంటిక్ ఫొటోలు బాగున్నాయి కదా చూసి ఆనందించాలి.. కానీ ఇలా బ్యాడ్ కామెంట్స్ పెట్టడం ఏంటి?

## 27న ఓటీటీలోకి ఆర్‌ఆర్‌ఆర్ డాక్యుమెంటరీ

దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్, హాలీవుడ్ బ్యూటీ ఒలివియా కథానాయికలుగా నటించారు. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా మేకింగ్ వీడియోను డాక్యుమెంటరీ రూపంలో తీసుకువచ్చిన విషయం తెలిసిందే. 'ఆర్‌ఆర్‌ఆర్- బిహైండ్ అండ్ బియాండ్' అంటూ వచ్చిన ఈ డాక్యు ఇటీవలే ఎంపిక చేసిన మల్టీప్లెక్స్ స్క్రీన్‌లలో విడుదలై మంచి కలెక్షన్లు రాబట్టింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 27 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్ విడుదల చేసింది. ఈ డాక్యుమెంటరీ రన్ టైం 1 గంట 38 నిమిషాలు ఉంది.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.